RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
# మహి న్యూస్
MAHI NEWS
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
మహి న్యూస్
ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
-: సంప్రదించండి :-
9059585898

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 132, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8, వెల రూ. 2, /- బుధవారం -12 - ఆగష్టు - 2026
published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

## రాజకీయ వైరాలు పక్కనబెట్టి ఒకే చోట..
### రేవతి సూలే రిసెప్షన్‌లో ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీ



వైభవంగా సుప్రియా సూలే కుమార్తె
రేవతి సూలే వివాహ రిసెప్షన్
రిసెప్షన్ కు తరలి వచ్చిన అగ్ర రాజకీయ నేతలు
2లో

## తిరుమలలో భారీ రద్దీ.. శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలు



తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ
శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం
నిన్న స్వామివారిని దర్శించుకున్న 81 వేల మంది భక్తులు
2లో

## తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి..
### 73 లక్షల ఓట్లు పోయినట్టే



- తెలంగాణలో 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ప్రాథమిక అంచనా

2లో

## 2025-26 రెండో త్రైమాసికంలో
# 10.7-శాతం వృద్ధిరేటు నమోదు
### ఏపీ ఆర్థిక వృద్ధిపై సీఎం చంద్రబాబు సమీక్ష

- సామాన్యుడిపై ధరల భారం వద్దు.. ఎల్ నినోను అధిగమించి 15శాతం వృద్ధి సాధించాలి
- ఎల్ నినో ప్రభావం, ధరల పెరుగుదలపై సీఎం ఆందోళన
- 15 శాతం వృద్ధిరేటు సాధించాలని అధికారులకు కొత్త లక్ష్యం
- సామాన్యుడిపై ధరల భారం పడకుండా కమిటీ ఏర్పాటుకు సూచన




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటూ సానుకూల వృద్ధిరేటుతో దూసుకెళ్తోంది. గడిచిన రెండేళ్లుగా జాతీయ సగటును మించి ప్రగతి సాధిస్తున్న ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన


2లో

## దళారుల వ్యవస్థను నిర్మూలించి, కళాకారులకు అండగా నిలవడమే లక్ష్యం

- హస్త కళాకారులకు అండగా ప్రభుత్వం.. లాభం లేకుండా కలప సరఫరాకు పవన్ ఆదేశం
- హస్త కళాకారులకు నాణ్యమైన కలప సరఫరాపై పవన్ సమీక్ష
- కేవలం నిర్వహణ ఖర్చులకే కలప అందించాలని ఆదేశం
- రాష్ట్రంలోని ఆరు ప్రాంతాల్లో క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల ఏర్పాటుకు చర్యలు


2లో

## మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం

- మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతకు మంత్రి లోకేశ్ హామీ


2లో

## నేతాజీ అస్థికల తరలింపు.. కుమార్తె పిటిషన్‌పై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

- నేతాజీ అస్థికలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకురావాలని పిటిషన్
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన నేతాజీ కుమార్తె అనితా బోస్ పఫ్
- పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు
- గతంలో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించిన ధర్మాసనం
- వారసులే నేరుగా కోర్టును ఆశ్రయించాలని గతంలో స్పష్టం చేసిన సుప్రీం


2లో

## చరిత్ర మన్మోహన్ సింగ్‌ను గౌరవంగా గుర్తుంచుకుంటుంది: బొగ్గు కుంభకోణం కేసు క్లీన్ చిట్‌పై సోనియా గాంధీ

మన్మోహన్ పై రాజకీయ దుష్ప్రచారాలకు తెరపడిందన్న సోనియా
విచారణ కోర్టు తీర్పును సుప్రీంకోర్టు తప్పుపట్టడాన్ని స్వాగతించిన సోనియా
సీబీఐ, ఈడీ వంటి సంస్థలను రాజకీయాలకు వాడుకుంటున్నారని మండిపాటు

ఢిల్లీ: బొగ్గు బ్లాకుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు

## ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..
# ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం
### 'హర్ ఘర్ తిరంగా'లో పాల్గొనాలని మోదీ పిలుపు

- ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం ఎగరేయాలని సూచన
- స్వాతంత్ర్య సమరయోధులకు నివాళు లర్పించాలని విజ్ఞప్తి
- 'వికసిత్ భారత్' నిర్మాణానికి ప్రతిజ్ఞ చేయాలని పిలుపు
- ఈ ఏడాది 'వందేమాతరం'కు ప్రత్యేక ప్రాధాన్యం



ఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా మిగతా 2 లో

## ప్రతి చిన్నారికి ప్రపంచ స్థాయి
# విద్యను అందించడమే లక్ష్యం
### తెలంగాణ మోడల్ దేశానికే స్ఫూర్తిగా నిలుస్తుంది

- పేద పిల్లల కలలకు బలమైన పునాదులు వేయాలంటే నిజమైన సంకల్పం ఉండాలి



హైదరాబాద్: భవనాలు నిర్మించడం ఎవరికైనా సులభమే కావచ్చు.. కానీ పేద పిల్లల కలలకు బలమైన పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి నిజమైన సంకల్పం ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయంటూ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కులం, మతం, ప్రాంతం, పేదరికం అనే అసమానతలను చెరిపేస్తూ... ప్రతీ చిన్నారికీ కార్పొరేట్‌తో సమానమైన ప్రపంచ స్థాయి విద్యను అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆయన ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక మౌలిక వసతులతో రూపుదిద్దుకుంటున్న ఈ సమీకృత గురుకులాలు సాధారణ పాఠశాలలు మాత్రమే కావని... పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలని సీఎం అన్నారు. పేద పిల్లల ఉన్నత కలలకు శాశ్వత చిరునామాగా నిలుస్తూ, దేశానికే 'తెలంగాణ మోడల్' విద్యారంగానికి ప్రతీకగా నిలిచేలా ఈ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు తరతరాల భవిష్యత్తును మార్చబోతున్నాయని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.




## కేబీఆర్ పార్కు చుట్టూ వన్‌వే..
# 18 నుంచి అమల్లోకి..

- పార్కు చుట్టూ అండర్‌పాస్‌ల నిర్మాణం నేపథ్యంలో ఈ నిర్ణయం
- "కేబీఆర్ పార్కు చుట్టూ అవసరమైన ప్రదేశాల్లో సరైన లేన్ మార్కింగ్‌లు, లేన్ ఛేంజర్లు ఏర్పాట్లు చేశాం
- కీలకమైన కూడళ్లలో దిశానిర్దేశం చేసేందుకు ట్రాఫిక్ సైన్ బోర్డులు ఉంచాం
- ముఖ్యమైన ప్రదేశాల్లో 24x7 ట్రాఫిక్ సిబ్బందిని నియమించాం

2లో


2లో

## సీఎం సోదరులు షెల్ కంపెనీలతో
# లబ్ధి పొందుతున్నారు

- సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై కేటీఆర్ సంచలన ఆరోపణలు
- టెసరాక్ కంపెనీకి రూ.200 కోట్ల విలువైన భూమి కేటాయించారని విమర్శ
- కేవలం లక్ష రూపాయల మూలధనంతో కంపెనీ ఏర్పాటు చేశారని వెల్లడి
- రేవంత్ సోదరులకు షెల్ కంపెనీలు.. భారీగా లబ్ధి: కేటీఆర్ సంచలన ఆరోపణలు

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక



### తప్పులకు 'ఏఐ'ని నిందిస్తే కుదరదు

## బ్యాంకులకు ఆర్బీఐ గట్టి హెచ్చరిక

ఢిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంలో బ్యాంకులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. 'ఏఐ' వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు సంబంధించి పూర్తి జవాబుదారీతనం బ్యాంకులదేనని, పొరపాటు జరిగినప్పుడు ఏఐ మోడళ్లను నిందించడం ఆమోదయోగ్యం కాదని గట్టిగా హెచ్చరించారు. మంగళవారం ముంబైలో ఫిక్కీ, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన 'ఫైబాక్ 2026' సదస్సులో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏదైనా నిర్ణయం విషయంలో అంతిమ బాధ్యత బ్యాంకుదే తప్ప, సేవలు అందించిన వెండార్‌ది, అల్గారిథమ్‌ది కాదని మల్హోత్రా స్పష్టం చేశారు. "ఈ నిర్ణయం తీసుకున్నది మోడల్ అని చెప్పడం సమర్థనీయం కాదు. రెగ్యులేటర్‌గా మేము కానీ, కస్టమర్లు కానీ ఇటువంటి సమాధానాలను ఎప్పటికీ అంగీకరించం" అని ఆయన తేల్చి చెప్పారు. మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయంగా కాకుండా, దానికి అదనపు తోడ్పాటునిచ్చే సాధనంగా మాత్రమే ఏఐని వినియోగించుకోవాలని సూచించారు. ఏఐ అందించే సిఫార్సులను విశ్లేషించగలగడం, అవసరమైనప్పుడు జోక్యం చేసుకుని వాటిని సవరించగలగడం వంటి పటిష్టమైన మానవ పర్యవేక్షణ వ్యవస్థలో అంతర్భాగంగా ఉండాలని మల్హోత్రా నొక్కిచెప్పారు. ప్రతి బ్యాంకు బోర్డు ఆమోదించిన నిర్దిష్ట ఏఐ విధానాన్ని కలిగి ఉండాలని, థర్డ్-పార్టీల నుంచి సేవలు పొందినప్పటికీ ఫలితాలకు బ్యాంకులే జవాబుదారీగా ఉండాలని స్పష్టం చేశారు. కస్టమర్ సేవలను మెరుగుపరచడం, జీఎస్టీ ఫైలింగ్స్, డిజిటల్ ఫుట్‌ప్రింట్స్ వంటి డేటా ఆధారంగా రుణ సదుపాయాలను విస్తరించడం, మోసాలను గుర్తించడం వంటి అంశాల్లో ఏఐకి అపారమైన సామర్థ్యం ఉందని గవర్నర్ పేర్కొన్నారు. అదే సమయంలో, మోడల్ పక్షపాతం, డేటా గోప్యత, సైబర్ భద్రతా ముప్పుల పట్ల బ్యాంకులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఏఐ ద్వారా జరిగే మోసాలను అడ్డుకోవడానికి కూడా తిరిగి అదే ఏఐ సాంకేతికతను ఆయుధంగా వినియోగించుకోవాలని వ్యాఖ్యానించారు.

## రాజకీయ వైరాలు పక్కనబెట్టి ఒకే చోట.. రేవతి సూలే రిసెప్షన్‌లో ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీ

ఢిల్లీ : ఢిల్లీ వేదికగా దేశ రాజకీయాలలోని దిగ్గజ నేతలందరూ ఒకే వేదికపై కొలువుదీరిన ఒక అరుదైన, ఆసక్తికర ఘట్టం ఆవిష్కృతమైంది. ఎన్సీపీ (ఎస్పీ) వర్కింగ్ ప్రెసిడెంట్, ఎంపీ సుప్రియా సూలే కుమార్తె రేవతి సూలే – సారంగ్ లఖానీల వివాహ రిసెప్షన్ వేడుక దేశ రాజధానిలోని శరద్ పవార్ నివాసంలో అత్యంత వైభవంగా జరిగింది. నిత్యం రాజకీయ ప్రత్యర్థులుగా పార్లమెంటులోనూ, పబ్లిక్ వేదికలపై సవాళ్లు విసురుకునే అగ్ర నేతలందరూ తమ వైరి వర్గాలను పక్కనబెట్టి ఈ వేడుకకు హాజరయ్యారు. ఈ రిసెప్షన్‌కు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీలతో పాటు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ తదితర ప్రముఖులు విచ్చేసి కొత్త దంపతులను ఆశీర్వదించారు. ప్రధాని మోదీ, అమిత్ షా, శరద్ పవార్ ఒకే ఫ్రేమ్‌లో నిలిచి ఆప్యాయంగా పలకరించుకోవడం, రాహుల్-సోనియా కుటుంబ సమేతంగా పవార్ కుటుంబంతో ముచ్చటించడం నెటిజన్లు, మీడియా దృష్టిని విశేషంగా ఆకర్షించింది.

## 'కేరళ' ఇకపై 'కేరళం'.. బిల్లుకు లోక్‌సభ ఆమోదం

ఢిల్లీ: కేరళ రాష్ట్రం పేరును 'కేరళం'గా మారుస్తూ ప్రతిపాదించిన బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. మంగళవారం విపక్ష సభ్యుల నినాదాలు, నిరసనల మధ్య ఎటువంటి చర్చ లేకుండానే ఈ బిల్లును సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఫలితంగా రాష్ట్రం పేరు మార్పు ప్రక్రియలో మరో కీలక ఘట్టం పూర్తయింది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభలో లేకపోవడంతో, ఆయన తరఫున హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ 'కేరళ (పేరు మార్పు) బిల్లు, 2026'ను ప్రవేశపెట్టారు. ఢిల్లీలో నిరసనకారులపై పోలీసుల చర్యలతో పాటు ఇతర కీలక అంశాలపై అమిత్ షా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ఈ గందరగోళ పరిస్థితుల నడుమనే బిల్లుకు సభ ఆమోదం ముద్రవేసింది. మలయాళంలో తమ రాష్ట్రాన్ని 'కేరళం' అని పిలుస్తారని, అధికారికంగా కూడా అదే పేరును ఖరారు చేయాలని కేరళ శాసనసభ 2024 జూన్‌లో తీర్మానం చేసింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన అనంతరం, రాష్ట్రపతి ఈ ముసాయిదా బిల్లును రాష్ట్ర అసెంబ్లీకి పంపారు. 2026 జులైలో అసెంబ్లీ దీనికి ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ బిల్లు ఆమోదంతో రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో సవరణలు జరగనున్నాయి.

### త్వరలో రూ.10, రూ.20 ప్లాస్టిక్ నోట్లు..

## ఫీల్డ్ ట్రయల్స్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ: దేశంలో త్వరలో పాలిమర్ (ప్లాస్టిక్) కరెన్సీ నోట్లు చెలామణిలోకి రానున్నాయి. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను క్షేత్రస్థాయి ప్రయోగాల కోసం జారీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఒక్కో డినామినేషన్‌లో వంద కోట్ల చొప్పున నోట్లను ప్రయోగాత్మకంగా జారీ చేసే ప్రతిపాదనను ఆమోదించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు పార్లమెంటుకు వెల్లడించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సెంట్రల్ బోర్డు సిఫార్సు మేరకు 'ఆర్‌బీఐ చట్టం–1934'లోని సెక్షన్ 25 ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపింది. ఈ క్షేత్రస్థాయి ప్రయోగాలు విజయవంతమైతే భవిష్యత్తులో ఈ రెండు విలువల్లోని పాలిమర్ నోట్లను క్రమబద్ధంగా జారీ చేసే అవకాశం ఉంటుంది. అయితే, ప్రస్తుతం చెలామణిలో ఉన్న కాగితపు నోట్ల స్థానంలో వీటిని తీసుకురావడం లేదని, వాటితో పాటే ఈ కొత్త నోట్లు కూడా అందుబాటులో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలిమర్ నోట్ల సేకరణ ప్రక్రియ ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆర్‌బీఐ పేర్కొంది. అందువల్ల, వీటిని ఎప్పుడు ప్రవేశపెడతారు, దీనికి ఎంత ఖర్చవుతుంది అనే విషయాలపై ఇప్పుడే కచ్చితమైన వివరాలు చెప్పలేమని తెలిపింది. అంతర్జాతీయంగా చూస్తే, కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నుతాయి. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## సీఎం సోదరులు షెల్ కంపెనీలతో లబ్ధి పొందుతున్నారు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు నామమాత్రపు అర్హతలతో భారీ కంపెనీలను రిజిస్టర్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి పొందుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి సోదరులు బడా కంపెనీలకు యజమానులుగా మారుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కనీసం ఒక్క ఉద్యోగి కూడా లేని కంపెనీలను చిన్న నివాసాల చిరునామాలతో రిజిస్టర్ చేయించారని పేర్కొన్నారు. అటువంటి ఒక కంపెనీకే దాదాపు రూ. 200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని ప్రభుత్వం కట్టబెట్టిందని విమర్శించారు. ముఖ్యంగా, అనుముల కొండల్ రెడ్డి తన లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌లో 'టెసరాక్' కంపెనీకి ఛైర్మన్‌గా ఉన్నట్లు పేర్కొన్నారని తెలిపారు. మరో సోదరుడు జగదీశ్ రెడ్డి కాంట్రాక్టులు దక్కించుకుంటుండగా, ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డికి సింగరేణిలో కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు. ప్రతిపాదిత ఫోర్త్ సిటీ పరిధిలోని భూముల కేటాయింపులపై బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఒకరోజు ముందే ఇవే తరహా ఆరోపణలు చేసిన నేపథ్యంలో కేటీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కొండల్ రెడ్డి ఛైర్మన్‌గా ఉన్న టెసరాక్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు మహేశ్వరం మండలం రావిర్యాలలో సుమారు ఐదు ఎకరాల భూమిని కేవలం రూ. 7 కోట్లకు కేటాయించారని, దాని అసలు మార్కెట్ విలువ రూ. 100 కోట్లకు పైగా ఉంటుందని క్రిశాంక్ పేర్కొన్నారు. ఆ కంపెనీకి కేవలం రూ.లక్ష మూలధనం ఉందని, పటాన్‌చెరులోని ఒక చిన్న నివాసం నుంచి కార్యకలాపాలు సాగిస్తోందని ఆరోపించారు. కాగా, క్రిశాంక్ చేసిన ఆరోపణలను మంత్రి డి.శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.

### తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి..

## 73 లక్షల ఓట్లు పోయినట్టే

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఎంతో ఆసక్తి రేపిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. ఈ భారీ సవరణ ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 3.38 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రాథమికంగా లెక్క తేల్చారు. సేకరించిన సమాచారంలో ఇప్పటి వరకు దాదాపు 2.64 కోట్ల ఫారాలను డిజిటలైజేషన్ పూర్తి చేయగా, నమోదు ప్రక్రియ 78.30 శాతానికి చేరింది. అయితే ఈ నమోదు సరళిని గమనిస్తే రాబోయే రోజుల్లో రాష్ట్ర ఓటర్ల జాబితా స్వరూపమే మారిపోనుందని స్పష్టమవుతోంది. మరోవైపు, క్షేత్రస్థాయి పరిశీలనలో అధికారులకు సవాలుగా మారిన అనేక అంశాలు వెలుగుచూశాయి. మొత్తం 73.39 లక్షల ఎన్యూమరేషన్ ఫారాలను (21.70 శాతం) వివిధ కారణాల వల్ల సేకరించలేకపోయినట్లు అధికారులు 'అన్‌కలెక్టబుల్'గా వర్గీకరించారు. ఇందులో అత్యధికంగా 45.18 లక్షల మంది ఓటర్లు తమ నివాస ప్రాంతాల నుంచి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు గుర్తించగా, 9.22 లక్షల మంది ఓటర్లు మరణించినట్లు నమోదైంది. మరో 11.25 లక్షల మంది అసలు జాడ తేలక అడ్రస్ దొరకని స్థితిలో ఉండగా, 6.70 లక్షల మందికిపైగా ఇప్పటికే వేర్వేరు ప్రాంతాల్లో ఓటర్లుగా నమోదై ఉన్నట్లు అధికారులు తేల్చారు. ఈ భారీ వ్యత్యాసాలు, వలసల గణాంకాల నేపథ్యంలో తుది ఓటర్ల జాబితా ప్రక్షాళనలో ఊహించని పెద్ద మార్పులు చోటుచేసుకోనున్నాయి.

## తిరుమలలో భారీ రద్దీ.. శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటలు

తిరుపతి: శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో తిరుగిరులు భక్తజనసందోహంతో కిటకిటలాడుతున్నాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ భక్తులతో నిండిపోగా, వేలాది మంది భక్తులు వెలుపల క్యూలైన్లలో వేచి ఉన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న విపరీతమైన రద్దీ దృష్ట్యా, ఎలాంటి దర్శన టోకెన్లు లేని సాధారణ భక్తులకు శ్రీవారి సర్వదర్శనం లభించడానికి సుమారు 18 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉన్న భక్తుల సౌకర్యార్థం టీటీడీ యంత్రాంగం నిరంతరాయంగా పాలు, తాగునీరు మరియు అన్నప్రసాదాలను పంపిణీ చేస్తోంది. నిన్న (ఆగస్టు 10న) ఒక్కరోజే 81,064 మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, వారిలో 33,136 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. ఇక భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 5.36 కోట్లుగా నమోదైందని టీటీడీ వెల్లడించింది. భక్తుల రద్దీ అధికంగా ఉన్నందున, దర్శన ప్రక్రియ సజావుగా సాగేందుకు భక్తులందరూ యంత్రాంగానికి సహకరించాలని, ఆలయ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు కోరారు.

# 2025-26 రెండో త్రైమాసికంలో 10.7శాతం వృద్ధిరేటు నమోదు

మొదటి పేజి తరువాయి



ఏపీ, 2025-26 ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 10.7 శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. అయితే, ఈ సానుకూల వాతావరణంలోనూ ఎల్ నినో రూపంలో పొంచివున్న ముప్పును ముందుగానే పసిగట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దానిని అధిగమించి రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు పథంలో నడిపించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రణాళికా విభాగం అధికారులు సమర్పించిన జూలై నెల ఆర్థిక నివేదికపై ఆయన సమీక్ష నిర్వహించారు.

అన్ని రంగాల్లోనూ అద్భుత ప్రగతి

ప్రణాళికా విభాగం నివేదిక ప్రకారం, రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధి రేటు 2023-24లో 6.5 శాతం ఉండగా, 2025-26 నాటికి 9.9 శాతానికి పెరిగింది. ముఖ్యంగా వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో గణనీయమైన వృద్ధి నమోదైంది. 2025-26 రెండో త్రైమాసికంలో వ్యవసాయ రంగం 13.5 శాతం, పారిశ్రామిక రంగం 10.6 శాతం, సేవా రంగం 9.9 శాతం చొప్పున వృద్ధి సాధించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలుగా నిలిచాయి. పశుసంవర్ధక శాఖలో మాంసం, గుడ్ల ఉత్పత్తి పెరగడంతో పాటు, ఐటీ, రవాణా, వాణిజ్య కార్యకలాపాలు ఊపందుకున్నాయి. టెక్నాలజీ వినియోగంతో జీఎస్టీ వసూళ్లు 21 శాతం పెరిగి రూ.13,282 కోట్లకు చేరగా, రాష్ట్రంలో పెట్టుబడుల ప్రవాహం కూడా ఆశాజనకంగా ఉంది. రూ.2.88 లక్షల కోట్ల విలువైన మెగా ప్రాజెక్టులు, రూ.60 వేల కోట్ల ఎంఎస్ఎంఈ పెట్టుబడులు గ్రౌండింగ్‌లో మంచి వృద్ధిని కనబరిచాయి.

ఎల్ నినో సవాల్.. సీఎం దిశానిర్దేశం

ఈ ఆర్థిక ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, ఎల్ నినో ప్రభావంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో లోటు వర్షపాతం ఉంది. కృష్ణా నదిలో ప్రవాహాలు లేక శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నిండలేదు. గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించి ఆదుకున్నాం. భూగర్భ జలాలు కూడా తగ్గుతున్నాయి. ఈ పరిస్థితుల్లో జీఎస్‌డీపీ పడిపోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి" అని ఆయన సూచించారు. ప్రజలపై ఎలాంటి ధరల భారం పడకుండా చూసేందుకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. "సామాన్యుడిపై భారం పడకూడదు. నీటి లభ్యత, ఉత్పత్తులకు విలువ జోడింపు వంటి అంశాలపై తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలి. వాణిజ్య పన్నుల శాఖ మాదిరిగా అన్ని శాఖల్లో టెక్నాలజీని వాడి లక్ష్యాలు సాధించాలి" అని స్పష్టం చేశారు. జిల్లా, నియోజకవర్గం, మండలాల వారీగా నివేదికలు సిద్ధం చేస్తే లక్ష్య సాధన సులభమవుతుందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపై ప్రభావం పడకుండా చూడాలని, మొత్తంగా రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు దిశగా నడిపించేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్థిక, ప్రణాళికా శాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్, ప్రణాళికా విభాగం ఈడీ వీఆర్ అలపర్తి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు.

## మయన్మార్‌లో చిక్కుకున్న ఏపీ యువతను ఆదుకుంటాం: మంత్రి లోకేశ్

అమరావతి: ఉద్యోగాల పేరుతో మోసపోయి మయన్మార్‌లో చిక్కుకున్న ఆంధ్రప్రదేశ్ యువతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. బ్యాంకాక్‌లో ఉద్యోగాలంటూ నమ్మించి కొందరిని మయన్మార్‌కు తరలించిన నేపథ్యంలో బాధితులను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఏపీ భవన్ అధికారులను ఆదేశించారు. వివరాల్లోకి వెళితే.. బ్యాంకాక్‌లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామన్న సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మిన పలువురు నిరుద్యోగ యువకులు మయన్మార్‌లో చిక్కుకుపోయారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి లోకేశ్, బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయం అందిస్తుందని స్పష్టం చేశారు. వారిని సురక్షితంగా వెనక్కి తీసుకువచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ యువతకు కీలక సూచనలు చేశారు. సైబర్ నేరగాళ్లు పన్నే ఉచ్చులో పడొద్దని, ఉద్యోగాల విషయంలో పూర్తిస్థాయిలో ఆరా తీయకుండా ఎవరినీ నమ్మవద్దని హితవు పలికారు. ఇలాంటి మోసాలపై యువత చైతన్యవంతులై అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

### చరిత్ర మన్మోహన్ సింగ్‌ను గౌరవంగా గుర్తుంచుకుంటుంది

## బొగ్గు కుంభకోణం కేసు క్లీన్ చిట్‌పై సోనియా గాంధీ

ఢిల్లీ: బొగ్గు బ్లాకుల కేటాయింపు కేసులో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సుప్రీంకోర్టు క్లీన్ చిట్ ఇవ్వడం చారిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పేర్కొన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికకు ఆమె రాసిన ప్రత్యేక వ్యాసంలో... సుప్రీంకోర్టు తీర్పుతో మన్మోహన్ సింగ్‌పై ఇన్నాళ్లూ జరిగిన రాజకీయ కక్షసాధింపులకు, దుష్ప్రచారాలకు తెరపడిందని స్పష్టం చేశారు. "నాడు (2014 జనవరిలో) మన్మోహన్ సింగ్ చెప్పినట్లుగానే చరిత్ర ఆయన పట్ల చాలా దయతో, గౌరవంగా ప్రవర్తిస్తుంది" అని ఆమె గుర్తుచేశారు. సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ నివేదికను ఆమోదిస్తూ, విచారణ పరిధి దాటి వ్యాఖ్యలు చేసిన విచారణ కోర్టు తీరును సుప్రీంకోర్టు తప్పుపట్టడాన్ని సోనియా గాంధీ స్వాగతించారు. మన్మోహన్ సింగ్ సమగ్రతను, మచ్చలేని రాజకీయాన్ని దెబ్బతీసేందుకు అప్పట్లో రాజకీయ ప్రత్యర్థులు, కొందరు అధికారులు మరియు మీడియా ప్రణాళికాబద్ధంగా కుట్ర పన్నారని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వంపై మండిపడుతూ... సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను రాజకీయ అవసరాలకు వాడుకుంటున్నారని విమర్శించారు. యూపీఏ హయాంలో సాధించిన ఆర్థిక పురోగతి, ఉపాధి హామీ, విద్యా హక్కు, ఆహార భద్రత చట్టాల ప్రాధాన్యతను వివరిస్తూ.. మన్మోహన్ సింగ్ ప్రశాంతంగా ఉన్నప్పటికీ దేశానికి అత్యంత కీలకమైన సేవలు అందించిన ప్రధానిగా నిలిచిపోతారని కొనియాడారు.

## దళారుల వ్యవస్థను నిర్మూలించి, కళాకారులకు అండగా నిలవడమే లక్ష్యం

అమరావతి: రాష్ట్రంలోని సంప్రదాయ హస్తకళాకారులకు అండగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారికి అవసరమైన నాణ్యమైన కలపను ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అసలు ధరకే అందించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో 'క్రాఫ్ట్ వుడ్ బ్యాంకుల' ఏర్పాటుపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. కలప సేకరణ, రవాణా, నిల్వకు అయ్యే వాస్తవ వ్యయాన్ని మాత్రమే వసూలు చేస్తూ చేతివృత్తుల వారికి ముడిసరుకును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ముడిసరుకు కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కళాకారులకు ఈ వుడ్ బ్యాంకులు ఒక భరోసాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రక్రియలో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా కళాకారుల ఉత్పత్తి వ్యయం తగ్గి, వారికి ఆర్థిక భరోసా లభిస్తుందని వివరించారు. రాష్ట్రంలోని కొండపల్లి, ఏటికొప్పాక, సెట్టిగుంట, మాధవమాల, ఉదయగిరి, బొబ్బిలి వంటి ఆరు ప్రధాన కేంద్రాల్లో ఈ క్రాఫ్ట్ వుడ్ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నారు. కొండపల్లి బొమ్మలకు అవసరమైన తెల్లపొనికి, ఏటికొప్పాక హస్తకళలకు వినియోగించే అంకుడు, బొబ్బిలి వీణల తయారీకి వాడే పనస, రోజ్‌వుడ్ వంటి కలపను ఈ బ్యాంకుల ద్వారా సరఫరా చేస్తారు. అలాగే, రాజమండ్రి సెంట్రల్ వుడ్ బ్యాంకులో వెదురు, టేకు వంటివి అందుబాటులో ఉంటాయి. అరుదైన కలప జాతుల లభ్యతను మ్యాపింగ్ చేసి, వాటిని అటవీ నర్సరీలలో సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని పవన్ అధికారులను ఆదేశించారు.

### ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం..

## ఆగస్టు 15ను పండుగలా జరుపుకుందాం: మోదీ

ఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో ప్రజలు చురుగ్గా పాల్గొనాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఆగస్టు 15న ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించాలని కోరారు. 'హర్ ఘర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా.. హర్ మన్ తిరంగా' అంటూ దేశ ప్రజల్లో స్ఫూర్తి నింపారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ రీల్‌ను షేర్ చేసుకున్న ప్రధాని.. ఆగస్టు 15ను గర్వంగా జరుపుకోవాలని సూచించారు. 'వికసిత్ భారత్' నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. "ప్రతి ఇంటా హర్ ఘర్ తిరంగాను ఓ వేడుకగా మార్చుకుందాం" అని పేర్కొన్నారు. ఇటీవల 'ఎక్స్' వేదికగానూ మోదీ 'హర్ ఘర్ తిరంగా'లో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రజలను కోరారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి ప్రతీక అని తెలిపారు. దేశం కోసం అత్యుత్తమంగా పనిచేయాలనే స్ఫూర్తిని అది అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఏడాది 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని 'వందేమాతరం' 150వ వార్షికోత్సవానికి అంకితం చేస్తున్నట్లు ప్రధాని తెలిపారు. దేశభక్తి, త్రివర్ణం పతాకంపై గర్వం, మాతృభూమిపై ప్రేమను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా ప్రారంభమైన 'హర్ ఘర్ తిరంగా' ద్వారా జాతీయ పతాకంతో ప్రజలకు మరింత వ్యక్తిగత అనుబంధం ఏర్పడేలా ప్రోత్సహిస్తున్నారు.

## డీఎస్సీ వ్యవహారంపై సీబీఐ విచారణ జరగాల్సిందే..

### నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలి: రోజా

అమరావతి: కూటమి ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలో భారీగా అక్రమాలు, అవకతవకలు జరిగాయని, ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు ఆర్కే రోజా డిమాండ్ చేశారు. నిరుద్యోగులను నట్టేట ముంచిన డీఎస్సీ ప్రక్రియపై సీబీఐ చేత తటస్థ విచారణ జరిపించాలని కోరుతూ నగరి నియోజకవర్గం పుత్తూరు పట్టణంలో ఆమె ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మొట్టమొదటి ఉద్యోగ నోటిఫికేషన్‌లోనే పేపర్ లీకేజీలు, అవినీతి అక్రమాలు రాజ్యమేలాయని రోజా తీవ్రస్థాయిలో ఆరోపించారు. ప్రశ్నాపత్రాన్ని తయారు చేసిన నవీన్ అనే వ్యక్తికే మొదటి ర్యాంక్ రావడమే పేపర్ లీక్ అయిందనడానికి సజీవ సాక్ష్యమని స్పష్టం చేశారు. పేపర్ లీకేజీ నిజం కాకపోతే మొదటి ర్యాంకర్ నవీన్‌కు ఉద్యోగం ఇవ్వకుండా, రెండో ర్యాంక్ నుంచి ఎందుకు నియామకాలు చేపట్టారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. మరోవైపు స్పోర్ట్స్ కోటా పేరుతో దొంగ జీవోలను తెచ్చి, పోస్టులను విచ్చలవిడిగా అమ్ముకుని రూ. కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుతో ఆడుకోవడం ఆపి, వెంటనే పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు నిరుద్యోగ భృతిని విడుదల చేయాలని ఆర్కే రోజా డిమాండ్ చేశారు.

## కేబీఆర్ పార్కు చుట్టూ వన్‌వే.. 18 నుంచి అమల్లోకి..

హైదరాబాద్: నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ ఈనెల 18 నుంచి వన్ వే అమలు చేయనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. పార్కు చుట్టూ అండర్‌పాస్‌ల నిర్మాణం నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వన్ వే కోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసినట్లు సీపీ సజ్జనర్ వెల్లడించారు. "కేబీఆర్ పార్కు చుట్టూ అవసరమైన ప్రదేశాల్లో సరైన లేన్ మార్కింగ్‌లు, లేన్ ఛేంజర్‌లు ఏర్పాట్లు చేశాం. కీలకమైన కూడళ్లలో దిశానిర్దేశం చేసేందుకు ట్రాఫిక్ సైన్ బోర్డులు ఉంచాం. వాహనదారులకు మార్గనిర్దేశం, సహాయం అందించడానికి ముఖ్యమైన ప్రదేశాల్లో 24ఐ7 ట్రాఫిక్ సిబ్బందిని నియమించాం. ప్రయాణికులు తమ ప్రయాణాన్ని సులభంగా ప్లాన్ చేసుకునేందుకు గూగుల్ మ్యాప్స్/నావిగేషన్ రూట్లలో అవసరమైన మార్పుల ప్రక్రియ చేశాం. ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్/సీసీటీవీ నెట్‌వర్క్ ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. ట్రాఫిక్ రద్దీని ఎప్పటికప్పుడు అంచనా వేయడానికి డ్రోన్ల ద్వారా రియల్-టైమ్ పర్యవేక్షణ ఉంటుంది. వన్‌వే అమలు ప్రారంభంలో ట్రాఫిక్ పరిస్థితులను సమీక్షించి దానికి అనుగుణంగా అవసరమైన సర్దుబాట్లు చేస్తాం. వన్ వే ట్రాఫిక్ విధానాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తమ ప్రయాణాలను ముందుగానే ప్లాన్ చేసుకోవాలి" అని సీపీ సూచించారు.

### చంద్రుడిపై శాశ్వత స్థావరం..

## భారత్‌ను భాగస్వామిగా ఆహ్వానించిన నాసా

ఢిల్లీ: చంద్రుడిపై శాశ్వత స్థావరం ఏర్పాటు చేయాలన్న అమెరికా ప్రణాళికలో భారత్ భాగస్వామి అయ్యే అవకాశం ఉంది. నాసా ప్రతిపాదించిన 'మూన్ బేస్' కార్యక్రమంలో చేరాలని ఇస్రోను అమెరికా ఆహ్వానించింది. బెంగళూరులో ఆగస్టు 5, 6 తేదీల్లో జరిగిన భారత్-అమెరికా సివిల్ స్పేస్ జాయింట్ వర్కింగ్ గ్రూప్ సమావేశంలో ఈ ఆహ్వానం అందింది.

చంద్రుడిపై శాశ్వత స్థావరం

చంద్రుడి దక్షిణ ధ్రువం సమీపంలో మానవులు నివసించే తొలి శాశ్వత స్థావరాన్ని ఏర్పాటు చేయాలన్నది నాసా ప్రణాళిక. వ్యోమగాములు అక్కడ నివసించడంతో పాటు పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మానవ సహిత, మానవ రహిత మిషన్ల ద్వారా అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా ఏర్పాటు చేయనున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువానికే నాసా ప్రాధాన్యం ఇస్తోంది. అక్కడ శాశ్వతంగా నీడలో ఉండే కొన్ని ప్రాంతాల్లో మంచు రూపంలో నీరు ఉండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఆ నీటిని తాగడానికి, ఆక్సిజన్, రాకెట్ ఇంధనంగా మార్చుకునే అవకాశం ఉంది. భవిష్యత్తులో అంగారకుడిపై మానవ యాత్రలకు చంద్రుడిని కీలక కేంద్రంగా ఉపయోగించుకోవాలన్నది నాసా లక్ష్యం.

భారత్ అనుభవానికి గుర్తింపు

చంద్రుడి దక్షిణ ధ్రువానికి సమీపంలో విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన తొలి దేశంగా భారత్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. 2023 ఆగస్టులో చంద్రయాన్-3లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ దిగాయి. ల్యాండింగ్ ప్రాంతానికి 'శివశక్తి పాయింట్'గా పేరు పెట్టారు. నాసా ఇప్పుడు అదే ప్రాంతంలో స్థావరం ఏర్పాటుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇస్రో అనుభవం కీలకంగా మారనుంది.

ఆర్టెమిస్ ఒప్పందంతో ముందుకు

మూన్ బేస్ సహకారం ఆర్టెమిస్ అకార్డ్స్ కింద భారత్-అమెరికా భాగస్వామ్యానికి కొనసాగింపుగా ఉండనుంది. శాంతియుత, పారదర్శక, సుస్థిర అంతరిక్ష అన్వేషణకు ఈ ఒప్పందం మార్గదర్శకంగా ఉంటుంది. 2023 జూన్ 21న భారత్ ఆర్టెమిస్ అకార్డ్స్‌పై సంతకం చేసింది.

బెంగళూరు సమావేశంలో అంతరిక్ష పరిశోధనల నుంచి లభించే శాస్త్రీయ సమాచారాన్ని పరస్పరం పంచుకోవడంపైనా చర్చలు ముందుకు తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించాయి.

నిసార్ నుంచి చంద్రుడి వరకు

భారత్, అమెరికా ఇప్పటికే నిసార్ ఉపగ్రహం ద్వారా భారీ అంతరిక్ష సహకారాన్ని కొనసాగిస్తున్నాయి. భవిష్యత్‌లో శాస్త్రీయ పరిశోధనలు, మానవ అంతరిక్ష ప్రయాణ సాంకేతికతపై కలిసి పనిచేయాలని తాజా సమావేశంలో నిర్ణయించారు. భారత్ గగన్‌యాన్ కార్యక్రమంతో మానవ అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతోంది. అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, భవిష్యత్తులో చంద్రుడిపై మానవ కార్యకలాపాల వంటి లక్ష్యాలను 'స్పేస్ విజన్ 2047'లో భారత్ నిర్దేశించుకుంది. ఈ నేపథ్యంలో నాసా ఆహ్వానం ఇస్రోకు కీలక అవకాశంగా మారనుంది.

### యుద్ధ నేరాల కేసులో

## సిరియా మాజీ అధ్యక్షుడు అసద్‌కు మరణశిక్ష

ఢిల్లీ: సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్‌కు మరణశిక్ష విధించారు. 14 ఏళ్ల సిరియా అంతర్యుద్ధం సమయంలో జరిగిన యుద్ధ నేరాలు, మానవ హక్కుల హననానికి సంబంధించిన కేసులో ఆయన్ను దోషిగా తేల్చిన కోర్టు కఠిన శిక్ష విధించింది. అసద్ ప్రస్తుతం దేశంలో లేకపోవడం గమనార్హం. అసద్ తమ్ముడు మహెర్ అల్ అసద్‌కు కూడా ఇదే కేసులో మరణశిక్ష పడింది. సిరియా సైన్యంలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన.. మాజీ పాలకుడి పాలనలో సైనిక వ్యవహారాల్లో ముఖ్య పాత్ర పోషించారు. అసద్‌కు మరో దగ్గరి బంధువు అతీఫ్ నజీబ్‌కు కూడా మరణశిక్ష విధించారు. 2011లో దక్షిణ సిరియాలోని దారా ప్రావిన్స్‌లో రాజకీయ భద్రతా విభాగానికి ఆయన అధిపతిగా ఉన్నారు. ఆ సమయంలో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలను అణచివేయడంలో కీలక పాత్ర పోషించినట్లు కోర్టు పేర్కొంది. 15 ఏళ్లలోపు చిన్నారులను ఉద్దేశపూర్వకంగా హతమార్చడం, హింసకు పాల్పడి మరణాలకు కారణం కావడం వంటి నేరాలకు నజీబ్ పాల్పడ్డారని కోర్టు నిర్ధారించింది. సిరియాలో కొత్తగా ఏర్పడిన తాత్కాలిక పాలకుల హయాంలో మాజీ ప్రభుత్వ నేతలపై జరుగుతున్న విచారణల్లో ఇది కీలక పరిణామంగా నిలిచింది. గత ప్రభుత్వంలో పనిచేసిన పలువురిపై ప్రస్తుతం కేసులు నడుస్తున్నాయి. ఇస్లామిస్ట్ నేతృత్వంలోని బలగాలు డమాస్కస్ వైపు దూసుకెళ్లడంతో 2024 డిసెంబరులో అసద్ కుటుంబంతో కలిసి సిరియా నుంచి పారిపోయారు. అనంతరం మాస్కోలో ఆశ్రయం పొందారు. మరోవైపు నజీబ్‌ను అరెస్టు చేసి విచారణకు హాజరుపరిచారు. మాజీ ప్రభుత్వంలో విచారణ ఎదుర్కొంటున్న అత్యున్నత స్థాయి అధికారుల్లో ఆయన ఒకరు.

### నేతాజీ అస్థికల తరలింపు.. కుమార్తె పిటిషన్‌పై

## కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ భౌతిక అవశేషాలను జపాన్ నుంచి భారత్‌కు తీసుకువచ్చేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఆయన కుమార్తె అనితా బోస్ పఫ్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వానికి, విదేశాంగ, హోం మంత్రిత్వ శాఖలకు నేడు నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. నేతాజీ కుమార్తె తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తదుపరి విచారణను సెప్టెంబర్ 28వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. దశాబ్దాలుగా జపాన్ రాజధాని టోక్యోలోని రెంకోజీ ఆలయంలో భద్రపరిచిన నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని పిటిషన్‌లో కోరారు. నేతాజీ కుమార్తెగా, చట్టబద్ధమైన వారసురాలిగా తనకు ఈ అంశాన్ని కోర్టు ముందు ప్రస్తావించే హక్కు ఉందని అనితా బోస్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. కొన్ని నెలల క్రితం ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో నేతాజీ సోదరుడి మనవడు ఆశిష్ రే దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనమే విచారించడానికి నిరాకరించింది. ఆ సమయంలో పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతి కోరిన న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ, నేతాజీ కుమార్తె నేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తారని తెలిపారు. ఆనాటి విచారణలో నేతాజీకి ఏకైక చట్టబద్ధమైన వారసురాలు అనితా బోస్ అని, ఆమె కూడా అస్థికలను వెనక్కి తీసుకురావాలనే కోరుకుంటున్నారని సింఘ్వీ వాదించారు. అయితే, "వారసురాలు పిటిషనర్‌గా లేరు. వారే స్వయంగా మా ముందుకు రావాలి. తెర వెనుక ఉండి పోరాటం చేయలేరు" అని ధర్మాసనం స్పష్టం చేసింది. నేతాజీ కుటుంబ సభ్యుల భావోద్వేగాలను గౌరవిస్తామని, అయితే చట్టపరమైన ప్రక్రియను సంబంధిత వారసులే ప్రారంభించాలని అప్పుడు సూచించింది. కోర్టు సూచనల మేరకే తాజాగా అనితా బోస్ పిటిషన్ దాఖలు చేయడంతో ధర్మాసనం విచారణకు స్వీకరించి కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. తన తండ్రికి దేశంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు వీలుగా అస్థికలను తీసుకురావడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆమె తన పిటిషన్‌లో ఆరోపించారు.

# పాపిరెడ్డి కాలనీలో వైభవంగా అమ్మవారి పలహారం బండి ఊరేగింపు

**కురుమ సంఘం, యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ.. భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు**




రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 11 : పాపిరెడ్డి కాలనీలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా కురుమ సంఘం మరియు యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పలహారం బండిని అలంకరించి కాలనీలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. యువత ఉత్సాహంగా పాల్గొని ఊరేగింపును ముందుండి నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాలు, అమ్మవారి నామస్మరణలతో కాలనీ అంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు, యువత, మహిళలు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు..

# వైసీపీ ర్యాలీని అడ్డుకోవడం దారుణం ఎమ్మెల్సీ భరత్



కుప్పం: ఆగస్టు 11 : కుప్పం వైసీపీ అధిష్ఠానం పిలుపు మేరకు కుప్పం పట్టణంలో సోమవారం నిర్వహించేందుకు ప్రయత్నించిన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడం దారుణమని ఎమ్మెల్సీ భరత్ అన్నారు. కుప్పం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మెగా డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయంటూ వైసీపీ చేస్తున్న విమర్శలకు సమాధానం చెప్పలేక అధికార కూటమి ప్రభుత్వం తమ పార్టీ చేపడుతున్న ఉద్యమాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోందని భరత్ ఆరోపించారు. ఇందులో భాగంగానే సోమవారం కుప్పంలో వైసీపీ ర్యాలీ నిర్వహించకుండా పోలీసులు అడ్డుకున్నారని పేర్కొన్నారు. ర్యాలీని అడ్డుకునే క్రమంలో టీడీపీ, బీజేపీకి చెందిన కొందరు నాయకులు హద్దులు మీరి తన తల్లిని అవమానించేలా మాట్లాడటం బాధాకరమని భరత్ అన్నారు. రాజకీయాల్లో విభేదాలు సహజమేనని, అయితే వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని అవమానకరంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇలాంటి రాజకీయ సంస్కృతిని చూడలేదని ఆయన అన్నారు. తన తల్లిని అవమానించేలా మాట్లాడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. ఈ ఘటనను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. రాజకీయ విమర్శలు విధానాలు, ప్రజా సమస్యలపై ఉండాలే తప్ప వ్యక్తిగత కుటుంబ సభ్యులను కించపరిచే స్థాయికి వెళ్లకూడదని భరత్ పేర్కొన్నారు. తన తల్లిని అవమానకరంగా మాట్లాడిన వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# కుప్పం మున్సిపాలిటీలో స్ప్రేయింగ్ కార్యక్రమం



కుప్పం: ఆగస్టు 11 : కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా మంగళవారం స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బంది ప్రత్యేక స్ప్రేయింగ్ పరికరాలతో మందును పిచికారీ చేశారు. వర్షాకాలంలో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉండటంతో వాటి నియంత్రణకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. నివాస ప్రాంతాలు, మురుగు కాలువలు, నీరు నిలిచే ప్రదేశాలు, దోమల ఉత్పత్తికి అనుకూలంగా ఉండే ప్రాంతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దోమల నియంత్రణ చర్యలను నిరంతరం కొనసాగించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఇళ్ల చుట్టూ పారిశుద్ధ్యాన్ని పాటించాలని సూచించారు. కుప్పం పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత పటిష్టం చేసేందుకు మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ చర్యలకు ప్రజలు కూడా సహకరించాలని అధికారులు కోరారు.




# సత్వరమే స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ

## గుమ్మలపాలెంలో ఐదు విద్యుత్ స్తంభాల ఏర్పాటు..

## అదే రోజు విధ్యుత్ సరఫరా పునరుద్ధరణ

కొయ్యూరు ఆగస్టు 11: : అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బంగారం పేట పంచాయతీ పరిధిలోని గుమ్మలపాలెం గ్రామంలో విరిగిపోయిన ఐదు విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి, అదే రోజు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.ఈ విషయాన్ని బంగారం పేట మాజీ సర్పంచ్ సుర్ల చంద్రరావు విద్యుత్ శాఖ ఏఈ పి. నాగ సతీష్ దృష్టికి ఫోన్ ద్వారా తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఏఈ ఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ సిబ్బందితో కలిసి ఐదు కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. అనంతరం సరఫరా పునరుద్ధరణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. రాత్రి 10 గంటల వరకు అక్కడే ఉండి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన అనంతరమే ఏఈ అక్కడి నుంచి వెళ్లారు. ప్రజల సమస్యపై తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించిన ఏఈ పి. నాగ సతీష్ చొరవపై బంగారం పేట, అంతాడ పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సుర్ల చంద్రరావు,బంగారం పేట, అంతాడ పంచాయతీల ప్రజల తరఫున ఏఈ పి. నాగ సతీష్‌కు, విద్యుత్ శాఖ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఐసీడీస్ ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి-2 ఫేజ్-1 శిక్షణ కార్యక్రమం నిర్వహణ



భీమవరం, ఆగస్టు 11 : భీమవరం అర్బన్, రూరల్ పరిధిలోని అంగన్‌వాడీ సిబ్బందికి మంగళవారం చింతలపాటి బాపిరాజు ఉన్నత పాఠశాలలో జ్ఞానజ్యోతి--2 ఫేజ్--1 శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో అమలు చేయాల్సిన ఆట ఆధారిత విద్య, తల్లిదండ్రుల భాగస్వామ్యం, పిల్లల అభివృద్ధి అంచనా, సమ్మిళిత విద్య వంటి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణలో చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించేందుకు అనుసరించాల్సిన బోధనా విధానాలు, పిల్లల అభ్యాస పురోగతిని అంచనా వేసే పద్ధతులు, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే చర్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ--2 కృప్ ఆనంద్, కే ఆర్ పి లు సాయిరామ్ తదితరులు వివిధ అంశాలపై శిక్షణ అందించారు. భీమవరం అర్బన్, రూరల్ ప్రాంతాలకు చెందిన అంగన్‌వాడీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# దోమల నిర్మూలనకు ఎనిమిదో వార్డులో ఫాగింగ్...

## వార్డ్ కౌన్సిలర్ అభిబ్ ఉన్నిసా అయుబ్.

## వార్డులో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని చెప్పిన వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వార్డులో దోమల నివారణకు గాను ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వార్డు కౌన్సిలర్ అభిబ్ ఉన్నీస అయూబ్ అన్నారు. మంగళవారం పరిగి మున్సిపల్ పరిధిలోని తుంకుల్ గడ్డలో దోమల నివారణ చర్యల్లో భాగంగా ఫాగింగ్ కార్యక్రమం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎనిమిదో వార్డులో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే. ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించాలని ఏమాత్రం ఆలస్యం చేయకూడదని వెంటనే చేయాలని చెప్పారని పేర్కొన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా పరిశుభ్రమైన ఆరోగ్యమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన పారిశుద్ధ్య చర్యలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డే అంజి, శివాజీ సైదులు మహేందర్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన: డీఎస్పీ అంజయ్య

## సిద్ధార్థ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు "సురక్ష కా తిరంగా - సైబర్ స్వతంత్ర తెలంగాణ" కార్యక్రమంలో భాగంగా, వికారాబాద్ డీఎస్పీ అంజయ్య సమక్షంలో ఈరోజు వికారాబాద్ పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1,000 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఓటిపి మోసాలు, లోన్ ఫ్రాడ్స్, సోషల్ మీడియా నేరాలు, పార్ట్‌టైమ్ జాబ్ మోసాలు, ఫేక్ అకౌంట్లు, ఆన్‌లైన్ గేమింగ్ & బెట్టింగ్, సైబర్ బ్లాక్‌మెయిల్ తదితర సైబర్ నేరాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటిపి, పిన్, పాస్‌వర్డ్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, ఇతర పోలీస్ అధికారులు, కళాశాల యాజమాన్యం, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిశ్రమలు, వసతుల అభివృద్ధిపై క్షేత్రస్థాయి పరిశీలన

కుప్పం: ఆగస్టు 11 : కుప్పం ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు విద్య, వైద్యం, విద్యార్థుల వసతి, మౌలిక సదుపాయాల కల్పనకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్ తెలిపారు. మంగళవారం ఆయన కుప్పం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి మదర్ డెయిరీ పరిశ్రమ, ప్రభుత్వ వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదట మదర్ డెయిరీ పరిశ్రమ ప్రాంతాన్ని సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. పరిశ్రమ ప్రతినిధులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులను తెలుసుకున్నారు. పరిశ్రమ అవసరాలకు నీటి సౌకర్యం కల్పించాలని ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వికాస్ మర్మట్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




చొరవతో హంద్రీ-నీవా సుజల స్రవంతి నీటిని కుప్పం ప్రాంతానికి తీసుకురావడంతో పరిశ్రమలకు కూడా నీటి అవసరాలు తీర్చే అవకాశం ఏర్పడిందన్నారు. హంద్రీ-నీవా కాలువ ద్వారా మదర్ డెయిరీతో పాటు ఇతర పరిశ్రమలకు అవసరమైన నీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని నీటి కాలువల ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీనివల్ల పారిశ్రామిక రంగంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. అనంతరం రాళ్లబూదుగూరు ప్రభుత్వ మహిళా వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వసతి గృహంలో అందుతున్న సౌకర్యాలు, ఆహారం, పరిశుభ్రత, సిబ్బంది పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు. వసతి గృహానికి సానుకూల స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంపై సమీక్షించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని, వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని వార్డెన్‌కు సూచించారు. విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి రాళ్లబూదుగూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఇటీవల చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య సేవలు అందించడంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం విజిలాపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి, పరిశుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. వసతి, భోజనం, పరిశుభ్రత తదితర అంశాల్లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వార్డెన్, పాఠశాల అధికారులకు సూచించారు. భోజనశాల గోడలపై పెయింటింగ్ సరిగా లేకపోవడాన్ని గుర్తించిన ఆయన గోడలకు కొత్తగా పెయింటింగ్ వేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేశారు. వంటగదిలో వంట సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు కొత్త స్టవ్‌ను కూడా మంజూరు చేశారు. విద్యార్థుల్లో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచడంతో పాటు పాఠశాలకు అవసరమైన కూరగాయలను అందుబాటులో ఉంచేందుకు పాఠశాల ప్రాంగణంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. చివరగా కడపల్లె డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ పాఠశాల, వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, వసతి గృహ నిర్వహణ, పరిశుభ్రత, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మట్ మాట్లాడుతూ కుప్పం ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విద్య, వైద్యం, వసతి, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై సమానంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సంస్థల్లో ప్రజలకు, విద్యార్థులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# జర్నలిస్టులకు రైల్వే పాసులు మంజూరు చేయండి రాయితీతో కూడిన కార్డులను పునరుద్ధరించండి

జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు.

విశాఖపట్నం ఆగస్టు -11 జిల్లా ఇంచార్జ్.: రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులకు రైల్వే పాసులు మంజూరు చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ .. బ్రాడ్ కాస్ట్.. స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్లు విజ్ఞప్తి చేశాయి.. ఈ.. మేరకు మంగళవారం దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాదుర్ ను పలువురు జర్నలిస్టులు కలిసి వినతి పత్రాలు సమర్పించారు.. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు(కార్యదర్శి )గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ కోవిడ్ కు ముందు జర్నలిస్టులకు రాయితీతో కూడా రైల్వే పాసులు ప్రతి ఏటా మంజూరు చేసే వారిని జిఎం కి వివరించారు.. అయితే కోవిడ్ తర్వాత జర్నలిస్టుల రైల్వే పాసులను తిరిగి పునరుద్ధరించలేదనీ.. ఈ విషయమై కేంద్ర రైల్వే మంత్రి.. రైల్వే బోర్డు జనరల్ మేనేజర్ కు కూడా తాము పలు సందర్భాల్లో విజ్ఞప్తి చేసామని ఆయనకు తెలియజేశారు.... అయితే రైల్వే పాసుల పునరుద్ధరణ పై ఎటువంటి పురోగతి కనిపించ లేదని జిఎంకు వివరించారు.. జర్నలిస్టుల వినతపై జనరల్ మేనేజర్ సందీప్ మాధుర్ మాట్లాడుతూ జర్నలిస్టుల రైల్వే పాసులకు సంబంధించి తనకు స్పష్టమైన అవగాహన ఉందన్నారు.. అయితే కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.. తాను కూడా జర్నలిస్టులు అందించిన వినతి పత్రాలను కేంద్రానికి నివేదిస్తామన్నారు.. తన పరిధి మేరకు జర్నలిస్టులకు సహాయం అందిస్తానన్నారు.. దక్షిణ కోస్తా రైల్వే జనరల్ మేనేజర్ సందీప్ మాధుర్ ను కలుసుకున్న సందర్భంగా గంట్ల శ్రీనుబాబు సింహాచలం స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి సింహాద్రినాథుడి జ్ఞాపిక అందజేశారు.. అలాగే అత్యంత మహిమాన్వితమైన చందన ప్రసాదము జిఎం కి అందించగా శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి నిజరూపం ఎంతో విశిష్టమైనది అన్నారు.. తాను కూడా స్వామిని దర్శించుకున్నట్లు చెప్పారు..రైల్వే జిఎం ను కలుసుకున్న వారిలో ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసరావు బ్రాడ్ కాస్ట్ అధ్యక్షులు ఇ.ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్.. కార్యదర్శి కె శ్రీనివాస రావు.. ఫెడరేషన్ ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్, టి కృష్ణమూర్తి నాయుడు, పి నగేష్ బాబు, బొబ్బర్ ప్రసాద్, హరి తదితర కార్యవర్గ సభ్యులు అంతా పాల్గొన్నారు




# మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీలు ఎమ్మార్పీఎస్ పుల్లయ్య ఆధ్వర్యంలో



అనంతపురం జిల్లా యాడికి మండలం: ఆగస్టు 11: ఆధ్వర్యంలోపద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఇంచార్జ్ చిన్న సుబ్బారావు మాదిగ మరియు కో ఇంచార్జ్ కోళ్ల కళ్యాణ్ మాదిగ . సూచన మేరకు నూతన గ్రామ కమిటీల ప్రక్రియలో భాగంగా ఎంపీ పుల్లయ్య మాదిగ యాడికి మండలం ఇంచార్జ్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా యాడికి మండలం కమలపాడు, చింతలాయపల్లి గ్రామాలలో గ్రామ కమిటీలువేసి30సంవత్సరాలుగా పోరాటం చేసి ఏబిసిడి ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగింది. వర్గీకరణ ఫలాలు మనమంతా అనుభవించాలంటే మన పిల్లలను ఉన్నత చదువులు చదివించి ప్రభుత్వఉద్యోగ ఉద్యోగాలు పొందాలని ఉద్యోగాలు వచ్చేవరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మీరు భాగస్వాములై మీ వంతు పద్మశ్రీ శ్రీ మందకృష్ణ మాదిగఅన్నగారి 30 సంవత్సరాల పోరాటానికి గుర్తుగా పని చేయాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాడికి మండల నూతన గ్రామ కమిటీల ఇంచార్జి ,ఎంపీ. పుల్లయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు , పాతకుట్ల బాలు మాదిగ, ప్రధాన కార్యదర్శి, జానకి రాముడు మాదిగ , గౌరవ అధ్యక్షులు , శ్రీనివాసులు మాదిగ,ఎమ్మార్పీఎస్. సీనియర్ నాయకులు, నరసింహులు మాదిగ, సూర్యుడు మాదిగ, వెంకటేష్ మాదిగ,, రమణయ్య మాదిగ , పుష్ప రాజు మాదిగ ,, గ్రామ యువకులు, శివకృష్ణ మాదిగ, శివ శంకర్ మాదిగ , భరత్ మాదిగ , బాబాయ్ మాదిగ,,రామంజి మాదిగ , తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనుల ఆడిట్..

## సామాజిక తనిఖీ మరియు ఆడిట్




ములుగు జిల్లా వాజేడు మండలం ఆగష్టు 11: ఉపాధి హామీ, జలశక్తి పథకాల కింద చేపట్టిన వివిధ అభివృద్ధి, నీటి సంరక్షణ పనులను మంగళవారం ప్రత్యేక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో సందర్శించి పూర్తిస్థాయి ఆడిట్ పరిశీలన నిర్వహించింది. మండలంలోని పేరూరు, గుమ్మడిదొడ్డి, చెరుకూరు గ్రామాలతో పాటు అటవీ సమీప ప్రాంతాల్లోని చెరువులు, వాగుల వద్ద పూర్తయిన పనులను బృందం సభ్యులు ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. నీటి సంరక్షణ పనుల నాణ్యత, రికార్డుల నమోదు, కేటాయించిన నిధుల వినియోగం మరియు పని ప్రదేశాల్లో కల్పించిన సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వర్షపు నీరు వృథా కాకుండా అటవీ ప్రాంతాల్లో నీటి నిల్వలను పెంచడం ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంపొందించడం, వేసవిలో అడవి జంతువులకు తాగునీటి కొరత లేకుండా చేయడమే ఈ పనుల ముఖ్య లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ ఆడిట్ పరిశీలన కార్యక్రమంలో ఏ.పి.ఒ సత్యందర్,ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ సర్వేశ్వరావు మరియు ఫీల్డ్ అసిస్టెంట్ సమ్మయ్య కార్యదర్శులు మహేష్ లు పాల్గొని, క్షేత్రస్థాయిలో పూర్తయిన పనుల వివరాలను, తనిఖీ బృందానికి వివరించారు.

RNI : APTEL/25/A0108
www.mahinewsindia.com
మహి న్యూస్
epaper: https://epaper.mahinewsindia.com
తెలుగు దినపత్రిక
బుధవారం - 12 - ఆగస్ట్ - 2026

# ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్

## రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్

అమరావతి, మహి న్యూస్, ఆగస్టు 11: ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు.. ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందిస్తే జాతి నిర్మాణానికి సహకరించినట్టే. ప్రతి ఉద్యోగి.. ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్ టేకప్ చేయాలి. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగాత్మకంగా చేస్తున్నారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్ వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనం. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరించగలిగితే... ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారు. దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ. నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించాం. జూలై నెలలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగాం. ఎల్ నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుంది. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. వీటిని అధిగమించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పంపిణీ - పి-ఫోర్ కు కర్లపాటి ట్రస్ట్ మద్దతు



జగ్గయ్య పేట మహి న్యూస్ ఆగస్టు 11 : కర్లపాటి ఆధ్వర్యంలో పి--ఫోర్ కార్యక్రమం లో భాగంగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులు, నిరుపేద వయోవృద్ధులకు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. సుమారు రూ.10 వేల విలువైన పౌష్టికాహారాన్ని ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విశ్రాంత వైద్య నిపుణులు డా. ఎన్. అనిల్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ మాతంగి కోటేశ్వరరావు తో కలసి అందజేశారు. ఈ కార్యక్రమం శ్రీ స్వామి రామానంద సరస్వతి వారి ఆశీస్సులతో నిర్వహించబడిందని ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ నిర్వహణ కమిటీ సభ్యులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. కర్లపాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి--ఫోర్ కార్యక్రమానికి తమ ట్రస్ట్ కూడా భాగస్వామ్యం అవుతూ పౌష్టికాహార లోపం తగ్గించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థుల చదువు నిమిత్తం ఐ లక్ష్మికి 2000 రూపాయల చెక్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి దేసు రామచంద్ర, పోపూరి శ్రీనివాస్ సహకరించగా శ్రేయస్సు సిబ్బంది లక్ష్మి, ట్రస్ట్ ప్రతినిధి రాయపూడి వెంకటేశ్వరావు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.





# పెనగలూరు న్యాయ పరిధి లో గల ఎంపీడీఓ సభ భవనం నందు నల్సా స్కీమ్స్ "న్యూ మాడ్యుల్ క్యాంప్స్" పై న్యాయ విజ్ఞాన సదస్సు




పెనగలూరు మహి న్యూస్ ఆగస్టు 11 : 11-08-2026 తేదీన ? గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు నల్సా స్కీమ్స్ "న్యూ మాడ్యుల్ క్యాంప్స్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007

**బాల్య వివాహాలు**

**పోక్సో యాక్ట్**

**జాతీయ లోక్ అదాలత్ (12-09-2026)**

**శాశ్వత లోక్ అదాలత్**



నాల్సా (పిల్లల కోసం అనుకూలమైన న్యాయ సేవలు) పథకం, 2024 పిల్లల కోసం న్యాయ సేవల విభాగం నాల్సా (మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులకు మరియు మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తులకు న్యాయ సేవలు) పథకం, 2024 మనోన్యాయ్ కోసం న్యాయ సేవల విభాగం మొదలగు అంశాలపై వివరించడము జరిగింది. ఈ కార్యక్రమంలో పెనగలూరు ఎంపీడీఓ, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎ.ఎన్.యం, డి.ఎల్.యస్.ఎ సిబ్బంది, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు, డ్వాక్రా గ్రూప్ మహిళలు, మెప్మా సభ్యులు, పోలీస్ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారికి శాకాంబరి అలంకరణ



యానాం, మహీ న్యూస్, ఆగస్టు 11: కేంద్ర పాలిత ప్రాంతమైన యానం శివారు కనకాలపేట గ్రామంలో కొలువై ఉన్న గ్రామదేవత శ్రీ పోలేరమ్మ తల్లి అమ్మవారికి ఆషాఢ మాసం సందర్భంగా శాకాంబరి అలంకరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ఆడపడుచులు అమ్మవారికి పసుపు, కుంకుమలు, చలివిడి, వడపప్పు, పానకాలు, వివిధ రకాల పిండి వంటలతో సారే సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు కోణంబట్ల శ్రీరామచంద్రమూర్తి శర్మ, ఆయన తనయుడు సాయి శర్మ అర్చకత్వంలో కనకాల వీరబాబు, పద్మకుమారి,దంపతులచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనకాలపేట గ్రామానికి చెందిన, కనకాల వెంకటరవు, దంగుడుబియ్యం బుచ్చిరాజు, హంసాని రామలక్ష్మణుడు,కనకాల వెంకట్రావు,కవల కోటి, కవల తిరుమల నాయుడు, పెంటపాటి కిరణ్, చోడపనీడి వీరేష్,యాళ్ళ లక్ష్మణరావు, గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు.





# పిల్లంకలో ఘనంగా మాస శివరాత్రి పూజలు



తాళ్ళరేవు మండలం, మహి న్యూస్, ఆగస్టు 11: కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పిల్లంక గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి ఆలయంలో పవిత్ర ఆషాఢమాస మాస శివరాత్రి సందర్భంగా మంగళవారం విశేష పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త వేలూరి వెంకట కామేశ్వర శర్మ (కాశిబాబు) నేతృత్వంలో కామేశ్వరి సమేత కామేశ్వర స్వామివారికి ఏకాదశి ద్రవ్యాలు, 21 రకాల కాయగూరలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా విద్యా గణపతి, సంతాన గోపాల స్వామి, సూర్యనారాయణ స్వామి, శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నవగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల కాయగూరలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# 102 తల్లి-బిడ్డ వాహనాలతో గర్భిణీలకు రవాణా కష్టాలు తొలగింపు....

## మాతాశిశు ఆరోగ్య రక్షణకు భరోసా..




కాకినాడ, మహి న్యూస్, ఆగస్టు 11: గర్భిణీలకు రవాణా కష్టాలు దూరం చేయడంతో పాటు, మాతా శిశు మరణాలను అరికట్టడమే ధ్యేయంగా జిల్లా వ్యాప్తంగా 18 కొత్త '102' తల్లి-బిడ్డ వాహనాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కు కేటాయించిన నూతన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్-102 వాహనాలను మంగళవారం కాకినాడ ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావుతో కలిసి లాంఛనంగాప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యుల ప్రత్యేక చొరవతో జిల్లా వ్యాప్తంగా 18 '102' తల్లి-బిడ్డ వాహనాల ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు పొందడానికి ఈ వాహనాలు ఎంతగానో దోహదపడ తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో మాతా మరియు శిశు మరణాలను పూర్తిగా తగ్గించి,జీరో శాతానికి తీసుకు వచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వివాహన అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేలా మొత్తం 18 కొత్త వాహనాలను కేటాయించడం జరిగిందని, ఈ వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీలు తమ ఇళ్ల నుంచి ఆసుపత్రికి, అదేవిధంగా ప్రసవం తర్వాత తిరిగి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి పూర్తి వీలుంటుందన్నారు. తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ 102 వాహనాల సేవలను పొందాలనుకునే గర్భిణులు వారి పరిధిలోని ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ల ద్వారా బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా హై-రిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళలు ఈ అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గర్భిణీ స్త్రీలు సాధారణ వైద్య సేవలు ఈ వాహనం ద్వారా చేయించు కోవాడానికి కూడా ఈ వాహనాలను ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ఈ వాహనాల సేవలకు సంబంధించి జిల్లా యంత్రాంగం తగు చర్యలు తీసుకుంటుందని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్.. జిల్లా ప్రజానీకం తరపున గౌరవ ముఖ్యమంత్రివర్యులకు, ఉపముఖ్యమంత్రివర్యులకువైద్య ఆరోగ్యశాఖ హెల్త్ మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

**కాకినాడ పట్టణ శాసనసభ్యులువనమాడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ....**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్య రంగానికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా 500 "తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్"(102)వాహనాలను ప్రారంభించినట్లు తెలిపారు. కాకినాడ జిల్లాకు తొలి విడత గా కేటాయించిన 18 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇతర అధికారులతో కలిసి 7 వాహనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గర్భిణీ స్త్రీలను సురక్షితంగా ఆసుపత్రులకు చేర్చడానికి, డెలివరీ తర్వాత ఇంటికి చేర్చడానికి ఈ సేవలు ఎంతగానోఉపయోగపడతాయని తెలిపారు... అత్యవసర సమయాలల్లోనూ,సరైన రవాణా సదుపాయాలు లేని సందర్భాల్లో ఈ వాహనాలు అందుబాటులో ఉంటాయని,నూతన టెక్నాలజీ తో పాటు ఆరు ఎయిర్ బెలూన్స్, అత్యవసర సహాయం కోసం ప్రత్యేక బటన్ సౌకర్యం ఈ తొలి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలలో కల్పించినట్లు వివరించారు.ఈ నూతన సేవలను జిల్లా ప్రజలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కొండబాబు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.అనిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా.లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసన్, సీఎస్ఆర్ఎంఓ డా. మెహర్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజంలో ముందంజలో నిలవాలి

## రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత-జౌళి శాఖ మంత్రివర్యులు సవిత,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లాలో 'బాలికే భవిష్యత్తు' వినూత్న కార్యక్రమం ఘనంగా నిర్వహణ







పుట్టపర్తి, మహి న్యూస్ ఆగస్టు,11: బాలికల విద్యాభివృద్ధి, సాధికారతే ధ్యేయంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వారి దిశానిర్దేశంలో, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి సమీపంలోని మామిళ్లకుంట క్రాస్ వద్ద "బాలికే భవిష్యత్తు" వినూత్న కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రేరణాత్మక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 1400 మంది బాలికలు, ఉపాధ్యాయులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేత-జౌళి శాఖ మాత్యులు శ్రీమతి సవిత గారు, పుట్టపర్తి శాసనసభ్యురాలు శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ,జిల్లా ఎస్పీసతీష్ కుమార్, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి , పద్మశ్రీ మరియూ అర్జున అవార్డు గ్రహీత, ప్రముఖ అథ్లెట్ మాలతి గారు పాల్గొన్నారు.



**మంత్రివర్యులు సవితమ్మ మాట్లాడుతూ...**

విద్యార్థినులు ఒకే ఒక లక్ష్యంపై దృష్టి సారించి, సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదగాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత శాఖ మంత్రి ఎస్. సవిత పిలుపునిచ్చారు. మన దేశంలో పూర్వకాలం నుండి నేటి వరకు మహిళలు అన్ని రంగాల్లోనూ అగ్రభాగాన నిలుస్తున్నారని, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్లే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.రాష్ట్రంలో మహిళల రక్షణ, ఉచిత బస్సు ప్రయాణం, 'తల్లికి వందనం' వంటి పథకాలు మరియు స్థానిక సంస్థల నుండి రాజ్యాంగ పదవుల వరకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని తెలిపారు.జిల్లాలో బాల్య వివాహాలను అడ్డుకోవడం అందరి సమిష్టి బాధ్యత అని, ఎక్కడైనా బాల్య వివాహాల యత్నాలు జరిగితే వెనువెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.సోషల్ మీడియా వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, చదువుకునే వయస్సులో ఇతర వ్యాపకాలకు లోనుకాకుండా ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...**



బాలికలు ఎట్టిపరిస్థితుల్లోనూ చదువును మధ్యలోనే ఆపకుండా కనీసం డిగ్రీ పూర్తయ్యే వరకు ఉన్నత విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో పదో తరగతి వరకు బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆ తర్వాత డ్రాపౌట్ శాతం పెరుగుతుండటం, బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు నమోదు కావడం ఆందోళనకరమన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 156 బాల్యవివాహాలను ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అడ్డుకున్నట్లు వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తులు, సోషల్ మీడియా, స్క్రీన్లకు లొంగిపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. అత్యవసర సమయాల్లో 112 టోల్ ఫ్రీ నంబర్‌ను ఉపయోగించుకోవాలని, ప్రతి సబ్‌డివిజన్‌లో ఐసీడీఎస్, జుడీషియరీ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేక కౌన్సెలింగ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయని స్పష్టం చేశారు. బాలికల రక్షణకు, వారి భవిష్యత్తుకు జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని తెలిపారు.

**పుట్టపర్తి ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

**మహిళల ప్రాధాన్యత ఉ స్ఫూర్తి**



భారతీయ సంస్కృతిలో ప్రాచీన కాలం నుండి మహిళలకు ఉన్నత స్థానం ఉంది.మహిళలు మరియు పురుషులు దేవుని సృష్టిలో ప్రత్యేకమైనవారు, ఒకరితో ఒకరికి పోటీ కాకుండా తమ ప్రతిభతో ముందుకు సాగాలి. ప్రతి మహిళ కూతురిగా, స్నేహితురాలిగా, కోడలిగా, తల్లిగా అనేక బాధ్యతలు నిర్వహిస్తోంది. సమాజంలో తమని తాము సమానంగా భావించి స్వీయ గౌరవాన్ని కాపాడుకోవాలి.విజయానికి మూడు సూత్రాలుగొప్పగా కలలు కనండి. లక్ష్యం పెద్దదిగా ఉంటేనే దాన్ని సాధించాలనే తపన పెరుగుతుంది. కష్టపడి పనిచేయండి, అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఎదురయ్యే ఆటంకాలను దాటుకుంటూ నిలకడగా శ్రమించాలి. సమాజంలో మార్పు కోసం ఎదురుచూడకుండా, మీరే ఆ మార్పు దిశగా అడుగులు వేయాలి.ప్రముఖ మహిళల ఉదాహరణలు మీరా కుమార్ (మొదటి మహిళా లోక్‌సభ స్పీకర్), కిరణ్ బేడీ (మొదటి మహిళా ఐపీఎస్ అధికారిణి), ఆనందీ గోపాల్ జోషి (మొదటి మహిళా డాక్టర్ - 1930ల కాలంలోనే యునైటెడ్ స్టేట్స్ వెళ్లి చదువుకున్నారు) వంటి ఎంతో మంది మహిళలు కష్టాలను ఎదుర్కొని చరిత్ర సృష్టించారు.చదువుతో పాటు సొంత ఆరోగ్య సంరక్షణ చాలా ముఖ్యం. మానసిక ప్రశాంతత కోసం ఏదైనా మంచి వ్యాపకం (పుస్తకాలు చదవడం, సింగింగ్, డ్యాన్సింగ్, పెయింటింగ్) అలవాటు చేసుకోవాలి.18 సంవత్సరాలు నిండిన తర్వాత ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడం చాలా ముఖ్యం. తల్లిదండ్రులను చూసుకునే బాధ్యతను మహిళలు కూడా సమానంగా స్వీకరించాలి. ఈ కార్యక్రమంలో పిడి ఐసిడిఎస్ ప్రమీల ,డిఈఓ క్రిస్టప్ప ,నరసయ్య పిడి డిఆర్డిఏ,ఫైరోజా బేగం డిఎండహెచ్ఓ, డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ రెడ్డి, డిసిపిఓ మహేష్ ఐసిడిఎస్ సిబ్బంది సిబ్బంది ఓఎస్సీ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది 1400 బాలికలు మరియు ఆ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీరేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ఏకాదశ హారతులు



తాళ్లరేవు, మహి న్యూస్, ఆగస్టు 11: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో కొలువై ఉన్న పురాతన శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామివారి ఆలయంలో మాస శివరాత్రి సందర్భంగా ఏకాదశ హారతుల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రీ కంఠం భీమేశ్వర శర్మ బ్రహ్మత్వంలో పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, శ్రీమతి వల్లి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, ఏకాదశ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ఏకాదశ హారతులు చేయించుకోవడం వల్ల సకల దోషాలు తొలగిపోతాయని ఆలయ అర్చకులు తెలిపారు. ప్రతి నెల దాతల సహకారంతో స్వామివారికి ఏకాదశ హారతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**యానాం (పుదుచ్చేరి): మహి న్యూస్, ఆగస్టు11: పుదుచ్చేరి ప్రజా పనుల శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావును ప్రజా పనుల శాఖ ఉద్యోగుల సంఘం నాయకుడు శార్వనణ్ ఆధ్వర్యంలోని బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా మంత్రిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ప్రజా పనుల శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంఘం నాయకులు మంత్రిని కోరారు.**

# 70 ఏళ్ల నిరీక్షణకు తెర..

## బంగారుపాళ్యం ఎస్సీ కాలనీ ప్రజల చిరకాల స్వప్నం సాకారం

**ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే పరమావధిగా దూసుకుపోతున్న పూతలపట్టు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్.**



చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం ఆగస్టు 11.: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని బంగారుపాళ్యం ఎస్సీ కాలనీ నివాసితులకు గత 70 సంవత్సరాలుగా స్మశాన వాటిక లేక పడుతున్న అవస్థలను



స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే మురళి మోహన్ నాడు ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను ఖచ్చితంగా పరిష్కరిస్తానని కాలనీ ప్రజలకు మాట ఇచ్చారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి బంగారుపాళ్యం ఎస్సీ కాలనీలో స్వయంగా పర్యటించిన ఎమ్మెల్యే, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి స్మశాన వాటిక కొరకు స్థలాన్ని మంజూరు చేయించారు. 7 దశాబ్దాల సుదీర్ఘ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, మండల తాసిల్దార్ షబ్బీర్, మండల సర్వేయర్ లావణ్య, ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు ఉన్నారు

# తుపాకీ పట్టే పరిస్థితులు ఎందుకొచ్చాయి?

## రాపర్తి ఆయిల్ మల్లూ కథ చెబుతా..! 'గడి' దర్శకుడు రామ్ ఇస్లావత్



హైదరాబాద్, మహిన్యూస్, ఆగస్టు 11: ఒక సాధారణ మనిషి చేతిలోకి తుపాకీ ఎందుకు వచ్చింది..? అతని జీవితంలో చోటుచేసుకున్న పరిస్థితులు ఏంటి..? ఆత్మగౌరవం కోసం అతను సాగించిన పోరాటం ఎలాంటిది..? అనే ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానమే 'గడి' చిత్రమని దర్శకుడు రామ్ ఇస్లావత్ తెలిపారు. మట్టి మనుషుల జీవితం, వారి కష్టాలు, పోరాటాలు, ఆత్మగౌరవం,



సామాజిక పరిస్థితులను ప్రతిబింబించే బలమైన కథాంశంతో 'గడి' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వాస్తవ సంఘటనల స్ఫూర్తితో రూపొందుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేసే విధంగా ఉంటుందని తెలిపారు. ఇప్పటికే కిష్టాపురం తండా, వికారాబాద్ అటవీ ప్రాంతం, చన్గోముల్ పరిసర ప్రాంతాల్లో పలు కీలక సన్నివేశాలను చిత్రీకరించినట్లు దర్శకుడు తెలిపారు. కథకు తగిన సహజమైన వాతావరణాన్ని ప్రతిబింబించేలా సహజ లొకేషన్లలో చిత్రీకరణ కొనసాగించినట్లు చెప్పారు. 'గడి' చిత్రంలో సూర్య కెశిరెడ్డి ప్రధాన పాత్రలో నటిస్తుండగా, రమణ, వర్షిత్ కొన్‌రెడ్డి, మహేందర్, వరుణ్, ఎ. రామ్, రమేష్, వీర తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రానికి సంగీతం వర్షిత్ కొన్‌రెడ్డి, ఛాయాగ్రహణం కృష్ణ, అసిస్టెంట్ ఫొటోగ్రఫీ హర్ష పొన్నమండ, ఎడిటింగ్ అక్షయ్ అందిస్తున్నారు. ప్రస్తుతం 'గడి' చిత్రానికి సంబంధించిన నిర్మాణ, తదుపరి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చిత్ర బృందం తెలిపింది. త్వరలోనే 'గడి' టీజర్‌తో పాటు ఇతర ప్రచార కార్యక్రమాల వివరాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది.

# ఇంద్రకీలాద్రిపై అన్నదాన విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణ

విజయవాడ/ఇంద్రకీలాద్రి, మహి న్యూస్, ఆగస్టు 11 : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం (ఇంద్రకీలాద్రి) కొండపై వేంచేసియున్న కనకదుర్గమ్మ వారికి ఆషాఢ మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ అన్నదాన విభాగం అధికారులు, సిబ్బంది అత్యంత భక్తిశ్రద్ధలతో ఆషాఢ సారెను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు (ఛైర్మన్) రాధాకృష్ణ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) సీనా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అన్నదాన విభాగం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఏఈఓ) తిరుమలేశ్వర్ రావు, సూపరింటెండెంట్ హేమ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అన్నదాన క్లర్కులు గంటా రమేష్ మరియు ప్రణీత్, వంట మాస్టర్లు, కార్మికులు మరియు హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంప్రదాయబద్ధంగా మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి చీర, సారె, గాజులు, పసుపు-కుంకుమలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఛైర్మన్ మరియు ఈవో మాట్లాడుతూ, భక్తులకు నిరంతరం అన్నప్రసాద సేవలు అందించే అన్నదాన విభాగం సిబ్బంది అంతా ఏకతాటిపైకి వచ్చి అమ్మవారికి ఈ విధంగా సారె సమర్పించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. అమ్మవారి కృపాకటాక్షాలు సిబ్బందిపై, వారి కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పాల్గొన్న సిబ్బందికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# వర్షాభావ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేందుకు రైతులకు అవగాహన కల్పించాలి




గుంటూరు, మహి న్యూస్, ఆగస్టు 11: ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా రైతులకు అవగాహన కల్పించేందుకు కిసాన్ మేళాలు ఎంతగానో



ఉపయోగపడతాయని ప్రత్తిపాడు శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు అన్నారు. మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ, ఆత్మ ఆధ్వర్యంలో లాం లోని కృష్ణ ఆడిటోరియంలో నిర్వహించిన కిసాన్ మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం, వ్యవసాయ అనుబంధ శాఖల విజ్ఞాన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం కారణంగా ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను రైతులు సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన



ఫలితాలను, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేసి, వాటి ప్రయోజనాలను వారు పొందేలా చేయడంలో ఇటువంటి కిసాన్ మేళాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. డాక్టర్‌కు రోగికి ఉన్న అవినాభావ సంబంధం మాదిరిగానే వ్యవసాయ శాస్త్రవేత్తకు రైతుకు మధ్య సన్నిహిత సంబంధం ఉండాలని ఆయన అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటికి శాస్త్రీయ పరిష్కారాలను సూచించాలని పేర్కొన్నారు. దేశానికి నాణ్యమైన వ్యవసాయ ఉత్పత్తులను అందించే జిల్లాగా గుంటూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, నూతన సాగు పద్ధతులను అందిపుచ్చుకోవడంతో పాటు వ్యవసాయ యాంత్రీకరణను విస్తృతంగా చేపట్టడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని తెలిపారు. కిసాన్ మేళాలో రైతులకు వివిధ వ్యవసాయ పద్ధతులు, పంటల సాగులో నూతన సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ అనుబంధ రంగాలపై నిపుణులు అవగాహన కల్పించారు. రైతులు తమ సందేహాలను శాస్త్రవేత్తలను నేరుగా అడిగి నివృత్తి చేసుకునేలా ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ వ్యవసాయ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన రైతులకు ఉపయోగకరంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్‌టెన్షన్ రామచంద్రరావు, లాం ఫారం ఏడీఆర్ దుర్గాప్రసాద్, ఆత్మ పీడీ వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ సత్యనారాయణ, మార్క్‌ఫెడ్ డీఎం నరసింహారెడ్డి, డీపీఎం రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే అర్జీలను గడువులోగా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 11: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిశీలించి, నాణ్యతతో కూడిన సంతృప్తికర పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, జిల్లాలోని మునిసిపల్ కమీషనర్ లు, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఈఆర్ఓలు తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారం, పింఛన్ల పంపిణీపై ప్రజా సానుకూల భావన, 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం, కార్యాలయాల విద్యుద్దీపాలంకరణ, ఎన్నికల సంబంధిత అంశాలు, సంక్షేమ పథకాల దరఖాస్తులు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా రెవిన్యూ అధికారి జి.నరసింహులు తో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కారం, పింఛన్లపై ప్రజా సానుకూల భావన పెంపొందించాలని తెలిపారు. పింఛన్ల పంపిణీ విషయంలో ప్రజల్లో సానుకూల భావన గతంలో 91 శాతం వరకు ఉండగా ప్రస్తుతం 86 శాతానికి తగ్గడం ఆందోళన కలిగించే అంశమని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరిస్థితిని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి, ప్రజా సానుకూల భావనను తిరిగి మెరుగుపరిచేలా ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పింఛన్ల పంపిణీలో సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ, గత కొన్ని నెలలుగా పర్యవేక్షణ తగ్గడం వల్ల ప్రజా సానుకూల భావనలో తగ్గుదల కనిపించిందని ఇకపై దీనిపై నిరంతరం సమీక్ష నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 15న నిర్వహించనున్న 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ,జిల్లా రెవెన్యూ అధికారి ఇప్పటికే ఇచ్చిన సూచనల మేరకు సంబంధిత కార్యక్రమాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రచార కార్యక్రమాల్లో భాగంగా "అనే నేను" పేరుతో అధికారులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ శాఖల సిబ్బంది తమ తమ బాధ్యతలకు అనుగుణంగా వ్యక్తిగత లక్ష్యాలను తెలియజేస్తూ వీడియోలు రూపొందించి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అధికారులు తమ బాధ్యతలు, ప్రజలకు అందించాల్సిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు అనుగుణంగా సొంత లక్ష్యాలను రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియోల ద్వారా ప్రజల్లో దేశభక్తి, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తి పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టరేట్‌తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా మెగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అటవీ, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి, డ్వామా, పంచాయతీ తదితర శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా కార్యక్రమాన్ని రూపొందించాలని, అందుబాటులో ఉన్న మొక్కలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై, వాణిజ్య సంస్థ, కార్యాలయం, పరిశ్రమ, ఫ్యాక్టరీ తదితర అన్ని ప్రదేశాల్లో జాతీయ జెండాను ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ శాఖలతో పాటు వాణిజ్య సంస్థలు, పరిశ్రమలు, ఆసుపత్రులు, మెడికల్ షాపులు, హోమ్‌స్టేలు, పర్యాటక సంస్థలు, చేనేత--జౌళి యూనిట్లు తదితర సంస్థలను కూడా కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ప్రముఖ క్రీడాకారులు, చేనేత రంగంలో జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన వ్యక్తులు, అవార్డు గ్రహీతలు, ఇతర ప్రముఖులతో దేశభక్తి సందేశాలతో కూడిన ప్రత్యేక వీడియోలు రూపొందించి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయాలని సూచించారు. తిరుమల తిరుపతి దేవస్థానం, పర్యాటక, చేనేత, క్రీడా శాఖలు కూడా తమ పరిధిలోని ప్రముఖులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఐవీఆర్ఎస్, వాట్సాప్ బ్లాస్ట్ ద్వారా ప్రజలకు దేశభక్తి సందేశాలను విస్తృతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ సూపర్--6 పథకాలను ప్రజలకు వివరించేలా ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లా స్థాయి అధికారులు, శాఖాధిపతులు తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితా సంబంధిత పరిశీలనలో అవసరమైన ధ్రువపత్రాలు సక్రమంగా స్వీకరించేలా ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, అదనపు ఏఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. జనన తేదీకి అనుగుణంగా అవసరమైన స్వీయ ధ్రువీకరణ, తల్లిదండ్రుల ధ్రువపత్రాలను నిబంధనల మేరకు పరిశీలించి, లోపాలు ఉన్న దరఖాస్తులను సరిచేసి మళ్లీ సమర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ వారీగా విచారణలు నిర్వహించే అధికారులు, నోటీసులు జారీ చేసే అధికారులు, స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేసే అధికారుల వివరాలతో స్పష్టమైన ప్రొసీడింగ్స్ జారీ చేయాలని సూచించారు. 'తల్లికి వందనం' పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఐగాట్ కర్మయోగి వేదికలో అందుబాటులో ఉన్న శిక్షణా కార్యక్రమాలను అధికారులు, సిబ్బంది పూర్తి చేసి వాటిని నిరంతరం అనుసరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని శాఖాధిపతులు తమ సిబ్బంది శిక్షణ పురోగతిని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్.డి.ఓ లు రాం మోహన్, భానుప్రకాష్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామంజనమ్మ, డి.ఆర్.డి.ఎ పిడి శోభన్ బాబు, డి.పి.ఓ సుశీలా దేవి, డ్వామా పి.డి. మద్ది లేటి, ఆర్ అండ్ బి ఎస్.ఈ రాజా నాయక్, జి.ఎస్. డబ్ల్యు.ఎస్. కో ఆర్డినేటర్ జగదీష్, సంబందిత జిల్లా అధికారులు ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయి శాఖాధిపతులు, తహసీల్దార్లు, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, అదనపు ఏఈఆర్ఓలు, విద్యా, ఉద్యానవన, అటవీ, చేనేత, క్రీడలు, పర్యాటక, ఐడిపిఆర్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి



గుంటూరు, మహి న్యూస్, ఆగస్టు 11 : రాజధాని పెరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సి.ఆర్.డి.ఏ కార్యాలయంలో మంగళ వారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 13వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించుటకు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, న్యాయాధికారులు, అఖిల భారత సర్వీసుల అధికారులు, మీడియా తదితరులు కూర్చునే ప్రదేశాల వద్ద ఏర్పాట్లు చేయాలని అన్నారు. అతిథులు వచ్చే మార్గాలు, పార్కింగ్ ప్రదేశం, వాహనాల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ ప్లాన్ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని ప్రదర్శించే శకటాలు తయారీ పూర్తి చేయాలని, 13వ తేదీన జరిగే తుది రిహార్సల్స్ లో పూర్తి స్థాయిలో ప్రదర్శన చూపాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. అంతకముందు 13వ తేదీన సీడ్ యాక్సెస్ రోడ్, స్టీల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవాల దృష్ట్యా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ప్రోటోకాల్ డైరెక్టర్ మోహన్ రావు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, తహసిల్దార్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గుంటూరులో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమం



గుంటూరు, మహి ఏ, ఆగస్టు 11 : గ్రీన్ గుంటూరులో భాగంగా ఆటోనగర్ ఎ.పి.ఐ.ఐ.సి ప్రాంగణంలో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఎ.పి.ఐ.ఐ.సి గుర్తించిన ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ ఎం.డి.నజీనా బేగం పాల్గొన్నారు. మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రీన్ గుంటూరు కార్యక్రమం ఉన్నతమైన కార్యక్రమం అన్నారు. ఆహ్లాదకర వాతావరణం కల్పించుటమే కాకుండా వాతావరణ సమతుల్యతకు దోహదం చేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం కూడా ప్రతీ ఒక్కరూ ఆరు అడుగుల మొక్కలను నాటి సెల్ఫీ తీసి పంపించాలని కోరడం జరిగిందన్నారు. గుంటూరు నగరాన్ని హరిత నగరంగా, పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దుటకు తీసుకున్న సంకల్పంలో భాగస్వామ్యమై పచ్చదనాన్ని నింపాలని కోరారు.

# ఇండియా టుడే-ఎండిఆర్ఏ ర్యాంకింగ్స్‌లో ఏఎన్‌యూకు జాతీయ గుర్తింపు

గుంటూరు, మహి న్యూస్, ఆగస్టు 11 : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్‌యూ) ప్రతిష్టాత్మక ఇండియా టుడే--ఎండిఆర్ఏ బెస్ట్ యూనివర్సిటీస్ ర్యాంకింగ్--2026లో జాతీయ స్థాయిలో సత్తా చాటిందని ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ ఆలపాటి కృష్ణ సత్య తెలిపారు. దేశంలోని అత్యుత్తమ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల సాధారణ విభాగంలో 10వ ర్యాంకు సాధించి టాప్--10లో స్థానం సంపాదించింది. అదేవిధంగా, గత మూడేళ్లుగా విశ్వవిద్యాలయం సాధించిన నిరంతర విద్యా ప్రగతి, నాణ్యతా ప్రమాణాల మెరుగుదలకు గుర్తింపుగా టాప్--5 మోస్ట్ ఇంప్రూవ్డ్ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఏఎన్‌యూ నిలిచింది. విద్యా పరిశోధనలో శ్రేష్ఠత, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, జాతీయ--అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పీజీ, డాక్టోరల్ కార్యక్రమాల విస్తరణ, పరిపాలన--మౌలిక వసతుల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న చర్యలకు ఈ ర్యాంకింగ్ నిదర్శనంగా నిలిచింది. విద్యా శ్రేష్ఠతతో పాటు సామాజిక సేవకు ప్రాధాన్యమిస్తూ విశ్వవిద్యాలయాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, పరిపాలనా సిబ్బంది చేస్తున్న సమిష్టి కృషికి ఈ జాతీయ గుర్తింపు ప్రతిబింబమని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

# గండేపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఆకస్మిక తనిఖీ..



గండేపల్లి, మహి న్యూస్, ఆగస్టు 11: ప్రజలకు రెవెన్యూ సేవలు సకాలంలో అందేలా రెవిన్యూ అధికారులు కృషి చేసి సుపరి పాలనను అందించాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ సూచించారు. మంగళవారం కాకినాడ జిల్లా పరిధిలోని గండేపల్లి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తనిఖీ చేశారు. ఈసందర్భంగాకార్యాలయాల్లోని పలు విభాగాలను జేసి కూలంకషం గా పరిశీలించారు. కార్యాలయాల రికార్డు రూమ్,సిబ్బంది హాజరు పట్టికలను జేసీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చిన అర్జీల పురోగ తిని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ.... ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలం లో అందేలా రెవెన్యూ అధికారులు కృషి చేయాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వ సుపరిపాలన సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు.. ఇందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. ప్రధానంగా పీజీఆర్ఎస్, రీసర్వేలకు సంబంధించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు పరి ష్కరించాలని జేసీ అధికారు లను ఆదేశించారు. రెవిన్యూ అంశాల పట్ల ప్రతివారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపరిపా లన ముఖ్య కమిషనర్లు భూ పరిపాలనా అంశాలపై తరచూ సమీక్షిస్తున్నారని ఆ దిశగా ఆశించిన పురోగతిని సాధిం చాలన్నారు. అనంతరం కార్యాలయం పరిసరాలను ఆయన పరిశీలించి కార్యాలయ ప్రాంగణాల ను నిరంతరం పరిశుభ్రం గా ఉంచుకోవాల న్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని అధికారులకు,సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో తాహసిల్దార్ పద్మజ ఇతర కార్యాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఏఐ (ఏఐ) ఆధారిత స్క్రీనింగ్ మరియు నవచేతన కార్యక్రమం అత్యంత కీలకం

## జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




కాకినాడ, మహి న్యూస్, ఆగస్టు 11: చిన్నారుల బంగారు భవిత కు అంగన్వాడీ కేంద్రాల ద్వారా బలమైన పునాది వేసేలా ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని,అభివృద్ధిలో ఎదురయ్యే ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ సీడీపీఓ లను ఆదేశించారు.? మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి 9 ప్రాజెక్టులకు చెందిన సీడీపీఓలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరు నెలల లోపు పిల్లలకు తల్లిపాలు పట్టించడం,1 నుండి 2 సంవత్సరాల వయసు పిల్లలకు అనుబంధ పోషకాహారం సరఫరా,టేక్ హోమ్ రేషన్ సరఫరా, 2 నుండి 3 సంవత్సరాల వయసు పిల్లల్లో ఎదుగుదల లోపాల విశ్లేషణ, మరి యు 'నవచేతన' కార్య క్రమంపై ప్రాజెక్టుల వారీగా పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చిన్నారుల్లో అభివృద్ధి ఆలస్యాలు మరియు వైకల్యాలను ప్రారంభ దశలోనే గుర్తించి తక్షణ సహాయక సేవలు అందించేందుకు ప్రభు త్వం 'నవచేతన' కార్యక్ర మాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డిజిటల్ టూల్స్ ద్వారా పిల్లల శారీరక, మానసిక, భాషా, సామా జిక మరియు స్వయం సహాయక నైపుణ్యాలను అంచనా వేయాలని జిల్లా కలెక్టర్ సిడిపిఓ లకు సూచించారు. అన్ని పారామీటర్లలో వచ్చే నెల సమీక్ష నాటికి ఆశించిన పురోగతిని సాధించాలని స్పష్టం చేశారు. లేనిప క్షంలో క్రమశిక్షణ తప్పవని హెచ్చరించారు.చిన్నారుల సర్వతోముఖాభి వృద్ధి లో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని, పిల్లల ప్రవర్తన, మాట,కదలిక లను పరిశీలించి డేటాను నమోదు చేయాలని తెలిపారు.సమస్య ఉన్న పిల్లలను వెంటనే వైద్య నిపుణు లకు రిఫర్ చేసి తగిన థెరపీ,ప్రత్యేక శిక్షణ అందించాలని ఆదేశించారు. చిన్నారుల్లో 6 ఏళ్ల లోపు 85% మెదడు అభివృద్ధి చెందుతుందని,ఈ దశలో సరైన పోషకా హారం, ముందస్తు బాల్య విద్య (ప్రీ-ప్రైమరీ లెవెల్) కీలకమని తెలిపారు.ఆట పాటల ద్వారా పిల్ల ల్లో చదువుపై ఆసక్తి ని పెంపొందించాలని సూ చించారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్షీణిస్తున్న నేటి తరుణంలో తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం విస్తృతంగా నిర్వహిస్తోం దని తెలిపారు. జిల్లాలోని ఏ ఒక్క అంగన్వాడీ కేంద్రం లోనూ పిల్లలు పోషకాహార లోపంతోబాధపడకూడదని, తల్లిదండ్రులు పరిశుభ్రత, పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా సహాయ కలెక్టర్ కుమారి ప్రియా క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఆహార పదార్థాలు మరింత నాణ్యతతో తయారు చేయాలని సూచించా రన్నారు.? ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ కుమారి ప్రియా, ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి సంబంధిత సీడీపీఓలు పాల్గొన్నారు.

# వర్సిటీలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలి



ఎచ్చెర్ల, మహి న్యూస్, ఆగస్టు 11: డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో క్రీడల ప్రాధాన్యాన్ని పెంపొందిస్తూ, వాటి సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని వర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కె.ఆర్.రజని సూచించారు. ఎచ్చెర్ల బి.ఆర్.అంబేడ్కర్ విశ్వవిద్యాలయంలో స్పోర్ట్స్ విభాగం నూతన డీన్‌గా డాక్టర్ అంకెం భాస్కర్ నియమితులైన సందర్భంగా జూలై 11 మంగళవారం విసి ఆయనకు నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లోనూ మెరుగైన ప్రోత్సాహం అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుతం వర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా సేవలందిస్తున్న డాక్టర్ అంకెం భాస్కర్ కొత్త బాధ్యతల్లోనూ ప్రతిభ చాటాలని విసి ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయంలో క్రీడా రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రాధాన్యమిస్తానని నూతన డీన్ భాస్కర్ పేర్కొన్నారు.

# రిమ్స్‌లో 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' (102) వాహనాల ప్రారంభం

## అత్యాధునిక సౌకర్యాలతో (102) వాహనాలు,

శ్రీకాకుళం, మహి న్యూస్, ఆగస్టు 11 : జిల్లా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా తేదీ. 11.8.2026న శ్రీకాకుళం గౌరవ శాసనసభ్యులు గొండు శంకర్ అధ్యక్షతన, మరియు ఇంచార్జ్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా॥ తాడెల శ్రీకాంత్ , డీసీహెచ్ఎస్ వారి ఆధ్వర్యంలో ఎన్.హెచ్.ఎమ్ మాతృ ఆరోగ్యం మరియు పోషణ విభాగం 102 తల్లీ బిడ్డ ఎక్స్ప్రెస్ సేవలు (డ్రాప్ బ్యాక్ సేవలు) అందించుటకు గాను, (8) తల్లీ బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్, రిమ్స్ ఆసుపత్రి ప్రాంగణం, శ్రీకాకుళంలో లాంచనంగా జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆరోగ్య సంస్థలలో ప్రసవించిన తల్లులు మరియు వారి నవజాత శిశువులను సురక్షితంగా వారి నివాసాలకు సకాలంలో పంపించుటకు తల్లీబిడ్డ ఎక్స్ప్రెస్ లను అత్యాధునిక సౌకర్యాలతో అందించబడినవని తద్వారా మాతృ మరియు శిశు మరణాలను తగ్గించవచ్చునని మరియు లబ్ధిదారులకు డబ్బు ఆదా అవుతుందని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఏర్పడిన ప్రభుత్వమని, ముఖ్యంగా విద్యా మరియు వైద్యరంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.జి. హెచ్. సూపరింటెండెంట్ జి. సౌమిని, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్. అప్పలనాయుడు, 102 డిస్ట్రిక్ కోఆర్డినేటర్ బాసూరు విజయ కుమార్, డిప్యూటీ డెమో కె. యర్రన్న, డిప్యూటీ హెచ్.ఇ.ఓ పి.మోహిని రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవీపై అవగాహన కల్పించడమే లక్ష్యం

### 95-95-99 లక్ష్యాల సాధనకు కృషి: కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 11 : అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ/ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే పోస్టర్లను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐఏఎస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. నాగ శశిభూషణ్ రెడ్డి, అదనపు డీఎంహెచ్ఓ డా. జి. వెంకట ప్రసాద్, డీసీహెచ్ఎస్ డా. పద్మాంజలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువతలో హెచ్ఐవీపై పూర్తి స్థాయి అవగాహన కల్పించడం, హెచ్ఐవీ వ్యాప్తిని అరికట్టడం, హెచ్ఐవీతో జీవిస్తున్న వారికి సకాలంలో పరీక్షలు మరియు చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు.

### 95-95-99 లక్ష్యాల గురించి అధికారులు వివరించారు:

మొదటి 95: హెచ్ఐవీతో జీవిస్తున్న వారిలో 95 శాతం మందికి తమ హెచ్ఐవీ స్థితి గురించి తెలిసేలా పరీక్షలు నిర్వహించాలి. ఇది ప్రస్తుతం చిత్తూరు జిల్లా 92,%, రెండవ 95: హెచ్ఐవీ ఉన్నట్లు గుర్తించిన వారిలో 95 శాతం మందికి యాంటీ రిట్రోవైరల్ థెరపీ చికిత్స అందించాలి. ఇందులో చిత్తూరు జిల్లా ప్రస్తుతం 91%, మూడవ 99: చికిత్స పొందుతున్న వారిలో 99 శాతం మందిలో వైరల్ లోడ్‌ను అణచివేయడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడుతూ హెచ్ఐవీ వ్యాప్తి అవకాశాలను తగ్గించాలి. ఇందులో ప్రస్తుతం చిత్తూరు జిల్లా 95% ఉన్నది. యువత హెచ్ఐవీపై అపోహలకు దూరంగా ఉండి, సరైన సమాచారాన్ని తెలుసుకోవాలని, ఏమాత్రం డౌట్ ఉన్నా అవసరమైన వారు సమీపంలోని ఐసీటీసీ కేంద్రాల్లో హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు. హెచ్ఐవీతో జీవిస్తున్న వారిపై వివక్ష చూపకుండా వారికి సామాజికంగా, వైద్యపరంగా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. 95-95-99 లక్ష్యాల సాధన ద్వారా హెచ్ఐవీ వ్యాప్తిని నియంత్రించి, ఎయిడ్స్ రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అధికారులు కోరారు

## తప్పిదాలను సరిదిద్దితే మాతృ మరణాలను నివారించవచ్చు

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 11: మాతృ మరణాలకు దారితీస్తున్న కారణాలను గుర్తించి, అందులోని లోపాలను సకాలంలో సరిదిద్దితే మాతృ మరణాలను నివారించవచ్చని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గత నెలలో మల్లనూరు, గంగవరం పీహెచ్‌సీల పరిధిలో జరిగిన రెండు మాతృ మరణాలపై అధికారులు, వైద్యులు, సిబ్బందితో కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. మాతృ మరణాలకు దారితీసిన పరిస్థితులు, వైద్య సేవల అందుబాటు, క్షేత్రస్థాయిలో తీసుకున్న చర్యలను పరిశీలించారు. గర్భధారణ జరిగిన వెంటనే గర్భిణులను గుర్తించి నమోదు చేయడంతో పాటు, గర్భధారణ సమయంలో అవసరమైన వైద్య పరీక్షలు, స్కానింగ్, రక్త పరీక్షలు, పౌష్టికాహారం సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. హైరిస్క్ గర్భిణులను ముందుగానే గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని, అత్యవసర పరిస్థితుల్లో ఆలస్యం చేయకుండా మెరుగైన వైద్య సదుపాయాలున్న ఆసుపత్రులకు తరలించాలని ఆదేశించారు. గర్భిణుల వివరాలను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పూర్తి కచ్చితత్వంతో నమోదు చేయాలని, క్షేత్రస్థాయిలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా తీవ్రమైన పరిణామాలకు దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణులు, వారి కుటుంబ సభ్యులకు మాతృ ఆరోగ్యం, ప్రమాద సంకేతాలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అవసరమైతే వైద్య సిబ్బందికి మాతృ మరణాల నివారణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గత రెండు సంవత్సరాల్లో జిల్లాలో సంభవించిన మాతృ, శిశు మరణాలపై సమగ్ర విశ్లేషణ నిర్వహించి, ప్రతి మరణానికి దారితీసిన కారణాలు, లోపాలను గుర్తించి వాటిని సరిదిద్దే చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇలాంటి చర్యలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా భవిష్యత్తులో మాతృ, శిశు మరణాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. మాతృ మరణాలకు గురైన రెండు కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సహాయం అందించేలా సిఫారసు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగశశిభూషణ్ రెడ్డి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి దేవి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ లత, డాక్టర్ అనూషతో పాటు వివిధ ఆసుపత్రులకు చెందిన వైద్యులు, పీహెచ్‌సీల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 11: ప్రసూతి, శిశు మరణాలను మరింతగా తగ్గించడంతో పాటు గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ వాహనాల ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొని వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రసూతి మరణాలు, శిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఉన్న రవాణా సౌకర్యాల లోటును భర్తీ చేస్తూ పాత వాహనాల స్థానంలో కొత్త వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. జిల్లాకు సుమారు 11 తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ వాహనాలు కేటాయించారని, వాటిని మండలాల స్థాయికి పంపించి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రతి మండలానికి ఒక వాహనం చొప్పున అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ సేవల ద్వారా గర్భిణీ స్త్రీలను ఇంటి నుంచి ఆసుపత్రికి, ప్రసవం అనంతరం ఆసుపత్రి నుంచి తిరిగి ఇంటికి ఉచితంగా తీసుకెళ్లే పికప్, డ్రాప్ సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య మౌలిక వసతులు బలోపేతం చేయడం ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. గత 10--15 సంవత్సరాలుగా రాష్ట్రంలో ప్రసూతి, శిశు మరణాలు గణనీయంగా తగ్గాయని, మిగిలిన మరణాలను కూడా పూర్తిగా నివారించే దిశగా ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తున్నాయని తెలిపారు. తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ వాహనాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని, ప్రజలకు ఈ సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

### చిత్తూరు నియోజకవర్గానికి ఆరు వాహనాలు

చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిత్తూరు నియోజకవర్గానికి ఆరు తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ వాహనాలు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వీటిలో ఐదు చిన్న వాహనాలు, ఒక పెద్ద అంబులెన్స్ ఉన్నట్లు తెలిపారు. చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి ఆరు వాహనాలను కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల అభినందనలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరోగ్య రంగంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. తల్లీ బిడ్డా ఎక్స్‌ప్రెస్ వాహనాల ద్వారా గర్భిణీలు, బాలింతలకు ఉచిత రవాణా సౌకర్యం అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలత, మాజీ మేయర్ ఆముద, డిఎంహెచ్వో డాక్టర్ నాగభూషణ్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మాంజలి దేవిఖ.లావణ్య, కూటమి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 11 : రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

# రీ-సర్వే పనులను ప్రభుత్వం నిర్దేశించిన గడువు లోపు వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలి

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 11: జిల్లాలో రీ-సర్వే పనులను ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు భూ సంబంధిత వివాదాలను చట్టబద్ధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్ని మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని నాగార్జున ఐఏఎస్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో రీ-సర్వే పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగరి డిఆర్డిఓ అనుపమ, చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు నాయుడు, పలమనేర్ ఆర్డీవో భవాని, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి మండలంలో రీ-సర్వే పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, భూ యజమానుల అభ్యంతరాలను నిబంధనల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో మొత్తం 4 రెవెన్యూ డివిజన్లు, 28 మండలాలు, 774 గ్రామాలు ఉండగా, మొత్తం 10,52,534 ఎకరాల విస్తీర్ణం ఉందని తెలిపారు.

### ఫేజ్-1, 2, 3లో 73 గ్రామాల్లో సర్వే పూర్తి

ప్రస్తుతం కొనసాగుతున్న రీ-సర్వేలో ఫేజ్-1, 2, 3 కింద 75 గ్రామాల్లో పనులు ప్రారంభించామని తెలిపారు. మొత్తం 62,666 ఎకరాల విస్తీర్ణం సర్వే పరిధిలో ఉండగా, ఇప్పటికే 73 గ్రామాల్లో సర్వే పూర్తయిందన్నారు. మొత్తం 59,378 ఎకరాల విస్తీర్ణంలో సర్వే పూర్తై, 93,570 ఎల్‌పీఎంలు అందాయని చెప్పారు. ఇందులో 4,229 జాయింట్ ఎల్‌పీఎంలు ఉండగా, వాటి శాతం 4.52గా నమోదైందన్నారు.

ఫేజ్-4లో 101 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి

ఫేజ్-4లో 101 గ్రామాల్లో పనులు ప్రారంభించగా, 1,52,116 ఎకరాల విస్తీర్ణం సర్వే పరిధిలో ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. మొత్తం 101 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం ఈ గ్రామాలు డీఎల్ఆర్ దశలో ఉన్నాయని, వీఎస్ లాగిన్ 1, వీఆర్వో లాగిన్ 8, తహసీల్దార్ లాగిన్ 52, ఆర్డీఓ లాగిన్ 25, జేసీ లాగిన్ 9గా ఉన్నాయని వివరించారు. 6 గ్రామాల్లో డీఎల్ఆర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు.

### ఫేజ్-5లో 47 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ పూర్తి

ఫేజ్-5లో 60 గ్రామాల్లో రీ-సర్వే పనులు ప్రారంభించామని, 1,16,517 ఎకరాల విస్తీర్ణం సర్వే పరిధిలో ఉందని తెలిపారు. గ్రౌండ్ ట్రూతింగ్ పనులు 13 గ్రామాల్లో కొనసాగుతుండగా, 47 గ్రామాల్లో పూర్తయ్యాయని పేర్కొన్నారు. అలాగే 15 గ్రామాల్లో వెక్టరైజేషన్ పూర్తయిందన్నారు. డీఎల్ఆర్ దశలో 30 గ్రామాలు ఉన్నాయని, వీఎస్ లాగిన్ 16, వీఆర్వో లాగిన్ 9, తహసీల్దార్ లాగిన్ 5గా ఉందని వివరించారు.

### ఫేజ్-6లో 92 గ్రామాల్లో రీ-సర్వే

ఆగస్టు 1 నుంచి ప్రారంభమైన ఫేజ్-6లో 92 గ్రామాలు ఉన్నాయని, మొత్తం 1,60,331.59 ఎకరాల విస్తీర్ణం సర్వే పరిధిలో ఉందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. వీటిలో 37 గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రారంభమైందని, 55 గ్రామాల్లో ప్రారంభం కావాల్సి ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను 31-12-2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించినట్లు చెప్పారు.

### అవసరాధారిత సర్వేలోనూ పురోగతి

అవసరాధారిత సర్వే కూడా వేగంగా కొనసాగుతోందని జాయింట్ కలెక్టర్ తెలిపారు. 1-08-2026 నాటికి చిత్తూరు డివిజన్‌లోని బంగారుపాళ్యం మండలం మొగిలి, జంబువారిపల్లె, వేదురుకుప్పం మండలం పథాగుంట, యాదమరి మండలం మాధవరం, నగరి డివిజన్‌లోని కార్వేటినగరం మండలం కొల్లగుంట గ్రామాల్లో సర్వే పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఐదు గ్రామాలకు కలిపి 8,412.67 ఎకరాల విస్తీర్ణం సర్వే పరిధిలో ఉందని, ఇప్పటివరకు 8,401 ఎల్‌పీఎంలు సర్వే చేయబడ్డాయని తెలిపారు. ప్రస్తుత రోజులో 267 ఎల్‌పీఎంలు సర్వే చేయగా, మొత్తం పురోగతి 276.38 ఎల్‌పీఎంలుగా నమోదైందన్నారు.

### భూ యజమానులకు పారదర్శకమైన సేవలు

భూ రీ-సర్వే ద్వారా భూ రికార్డులను మరింత ఖచ్చితంగా రూపొందించడంతో పాటు, భూ యజమానులకు పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేయాలని ఆయన సూచించారు. రీ-సర్వే ప్రక్రియలో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను అవసరమైన మేర వినియోగించుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఇన్వెంటరీ, రీ-సర్వే సంబంధిత కేసులను త్వరితగతిన పరిష్కరించి, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని తెలిపారు. సంబంధిత మండల ఎమ్మార్వోలు ప్రతిరోజు మండల సర్వేర్లతో మాట్లాడి రీ సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు, ప్రభుత్వ చౌక ధర దుకాణాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత రెవెన్యూ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## రైల్వే ప్రాజెక్టులు, భూసేకరణ, జాతీయ రహదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా,, ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 11 : రైల్వే ప్రాజెక్ట్,భూసేకరణ, జాతీయ రహదారులు పనులు శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2, కొల్లాడం, ఇరుగుళం, పెద్దేటిపాకం, రాళ్లకుప్పం, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, కృష్ణపట్నం పోర్ట్, రైల్వే ప్రాజెక్ట్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి, రాయల్ ఎంఫిల్డ్ కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో రైల్వే ప్రాజెక్ట్ పనులు,జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైప్ లైన్ పనులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పోర్ట్ పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు చెన్నై నేషనల్ హైవే పి డి లు, వెంకటేశ్వర్లు, రమేష్,రవీంద్రరావు, రైల్వే ప్రాజెక్టు అధికారి, సదరన్ రైల్వే అధికారి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎల్. శివకుమార్, టి టి డి వెల్ఫేర్ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఆర్అండ్ బి ఎస్ఈ రాజా నాయక్, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారి, సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, 3 శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, రాయల్ ఎంఫిల్డ్ ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, విసిఐసి రోడ్డు, ఏపిఐఐసి ప్రాజెక్ట్స్,వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న పనులపై నడికుడి - శ్రీకాళహస్తి, ఏర్పేడు - పూడి, గుమ్మడి పూండి-గూడూరు, గూడూరు-రేణిగుంట, పాకాల - తిరుపతి, తిరుపతి - కాట్పడి అర్కోణం - రేణిగుంట, సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను, దుగ్గరాజపట్నం, వేగవంతం చేయాలన్నారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట-రేణిగుంట, రేణిగుంట- కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వడమాలపేట, ఏర్పేడు మండలాలలో పాదిరేడు అరణ్యం, పల్లం గ్రామాల నందు టీటీడీ ఉద్యోగస్తులకు కేటాయించిన ఇళ్ల స్థలాలపై కూడా త్వరిత గతిన చర్యలు తీసుకొని పూర్తి చేయాలన్నారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, తిరుపతి, శ్రీకాళహస్తి,సూళ్లూరుపేట ఆర్డీఓలు, రామ్మోహన్, బానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అధికారి రాంప్రసాద్, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్,, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు చైతన్య, భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులు, బాలింతలకు '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలు



### తిరుపతి జిల్లాకు 16 వాహనాలు కేటాయింపు

తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 11: గర్భిణులు, బాలింతలకు సురక్షితమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రికి సకాలంలో చేర్చేందుకు, ప్రసవానంతరం తల్లి--బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాల ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో తిరుపతి జిల్లాకు కేటాయించిన 16 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, ఏపీ యాదవ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తదితర ప్రజాప్రతినిధులు కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ హైరిస్క్ ప్రెగ్నెన్సీ కేసులు, రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులు ఈ సేవలను ప్రత్యేకంగా వినియోగించుకోవాలని సూచించారు. గర్భిణులకు అవసరమైన యాంటీనేటల్ చెకప్‌లు, సంబంధిత వైద్య పరీక్షలు, వైద్యుల సూచన మేరకు ఐరన్ సుక్రోజ్ వంటి చికిత్సలు పొందేందుకు ఆసుపత్రులకు వెళ్లి రావడానికి 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ప్రసవం అనంతరం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన తల్లి, బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు కూడా ఈ వాహనాలను వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం పొందిన మహిళలు, గర్భిణులు ఈ ఉచిత రవాణా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంబంధిత ప్రభుత్వ వైద్యాధికారి, ఏఎన్ఎం లేదా ఆశా కార్యకర్త ద్వారా 102 నంబర్‌కు ఫోన్ చేసి 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను బుక్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. గర్భిణులు, బాలింతలకు సకాలంలో రవాణా సదుపాయం అందడం ద్వారా వైద్య సేవలకు వారి ప్రాప్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. హైరిస్క్ గర్భిణులను నిరంతరం పర్యవేక్షించడం, రక్తహీనతను తగ్గించడం, గర్భిణులు నిర్దేశిత సమయంలో వైద్య పరీక్షలకు హాజరయ్యేలా చూడటం ద్వారా తక్కువ బరువుతో శిశువులు జన్మించే పరిస్థితిని తగ్గించవచ్చని, తద్వారా మాతా--శిశు మరణాలను గణనీయంగా తగ్గించేందుకు ఈ సేవలు దోహదపడతాయని తెలిపారు. తిరుపతి జిల్లాలోని గర్భిణులు, బాలింతలు ఈ సదుపాయాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ఆరోగ్య శాఖ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇతర జిల్లాల సరిహద్దులకు సంబంధించి మాట్లాడుతూ, సాధారణంగా ఈ సేవలు సంబంధిత జిల్లాలోనే అందుబాటులో ఉన్నప్పటికీ, తిరుపతిలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వంటి ప్రధాన వైద్య సంస్థలు ఉన్నందున సమీప జిల్లాల నుంచి కూడా వైద్య సేవల కోసం గర్భిణులు, బాలింతలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అవసరాన్ని బట్టి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకునేలా సేవలను వినియోగించుకోవచ్చని వివరించారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తదితరుల సహకారంతో గర్భిణులు, బాలింతల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే '102 తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. తిరుపతి జిల్లాకు కేటాయించిన 16 వాహనాల్లో 15 వాహనాలు తిరుపతి ప్రాంతానికి, ఒక వాహనం శ్రీకాళహస్తి ప్రాంతానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గర్భిణులకు ఇంటి నుంచి ఆసుపత్రికి సురక్షితంగా చేరేందుకు, అవసరమైన వైద్య పరీక్షలకు హాజరయ్యేందుకు, ప్రసవం అనంతరం తల్లి--బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ఈ వాహనాలు ఉపయోగపడతాయని వివరించారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వైద్య సేవలను సకాలంలో పొందేందుకు ఈ సదుపాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డా. బాలకృష్ణ నాయక్, డీసీహెచ్ఎస్ డా. ఆనందమూర్తి, డీటీసీ మురళీమోహన్, ఏపీ యాదవ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి, జేబీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య శాఖ అధికారులు, వైద్య సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# ఉద్యానవనాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు

## 37 పార్కులు పీపీపీ విధానంలో అభివృద్ధి

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, ఆగస్టు 11,మహి న్యూస్।।నగర ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు నగరంలో పచ్చదనాన్ని మరింత పెంచేలా ఉద్యానవనాలను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. మంగళవారం ఆయన పరిమళ నగర్ ఉద్యానవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని ఉద్యానవనాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా పీపీపీ విధానంలో 37 పార్కులు, సాధారణ నిధులతో 8 పార్కులు, సీఎస్ఆర్ నిధులతో మరో 2 పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. అలాగే సాధారణ నిధులతో మరో 14 పార్కుల్లో ఆధునీకీకరణ పనులను చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం అందేలా పార్కులను తీర్చిదిద్దుతున్నట్లు కమిషనర్ తెలిపారు. ఉద్యానవనాల అభివృద్ధి, నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తామని చెప్పారు. అంతకుముందు సుంకేసుల రోడ్డులోని రాయల్ టవర్స్ వద్ద డ్రైనేజీ సమస్యను, గురు రాఘవేంద్ర నగర్‌లో తాగునీటి సమస్యను కమిషనర్ పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈ మనోహర్ రెడ్డి, డీఈఈ కృష్ణలత, పవన్ కుమార్ రెడ్డి, శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.





# నీటి నాణ్యత పరీక్షలకు ఆధునిక పరికరం

## పోర్టబుల్ వాటర్ టెస్టింగ్ ఎక్విప్‌మెంట్‌ను పరిశీలించిన కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, ఆగస్టు 11: మహి న్యూస్ -- కర్నూలు నగర ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడంలో భాగంగా నగరపాలక సంస్థ అత్యాధునిక పోర్టబుల్ వాటర్ టెస్టింగ్ ఎక్విప్‌మెంట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.



మంగళవారం నగరపాలక కార్యాలయంలో నూతన పరికరాన్ని కమిషనర్ పరిశీలించారు. ఈ పరికరం ద్వారా ఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా నీటి నాణ్యతను పరీక్షించడంతో పాటు పిహెచ్, టిడియస్, క్లోరిన్ మోతాదు, గారతనం తదితర అంశాలను పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు. పోర్టబుల్ పరికరం కావడంతో నగరంలోని ఏ వార్డు, వీధి లేదా ప్రజల ఇళ్ల వద్దకు సైతం తీసుకెళ్లి నీటి నమూనాలను అక్కడికక్కడే పరీక్షించే అవకాశం ఉందన్నారు. ఫలితాలను త్వరితగతిన తెలుసుకోవడం ద్వారా నీటి నాణ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఎక్కడైనా కలుషిత నీటి సమస్యను ప్రాథమిక దశలోనే గుర్తించి తక్షణ చర్యలు చేపట్టేందుకు ఈ పరికరం ఎంతగానో ఉపయోగపడుతుందని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ఏఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ హియరింగ్‌కు 207 మంది హాజరు

## రెండు రోజుల్లో 296 మంది నుంచి అభ్యంతరాల స్వీకరణ



కర్నూలు, ఆగస్టు 11: మహి న్యూస్।। కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, సరిపోలని ఓటర్లకు నిర్వహిస్తున్న హియరింగ్‌లో మంగళవారం రెండో రోజు 207 మంది హాజరై తమ అభ్యంతరాలు, వివరణలను సమర్పించినట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి (ఈఆర్ఓ), నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. నగరంలోని ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలో ఉన్న నగరపాలక సంస్థ సమావేశ భవనంలో హియరింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ మాట్లాడుతూ ఓటర్లు సమర్పించిన సంబంధిత పత్రాలు, ఆధారాలను అధికారులు పరిశీలించి వివరాలను నమోదు చేసినట్లు తెలిపారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో హియరింగ్ నిర్వహించాల్సిన 2,434 మందిలో ఇప్పటివరకు రెండు రోజుల్లో 296 మంది హాజరయ్యారని పేర్కొన్నారు. ఆగస్టు 31వ తేదీ వరకు హియరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీలో అవసరమైన పత్రాలతో హాజరై తమ అభ్యంతరాలు, వివరణలను సమర్పించాలని సూచించారు. అలాగే త్వరలో ఓటర్లకు అందించనున్న ఫారం-6, ఫారం-7, ఫారం-8లను పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ ఏఈఆర్ఓలు, అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.





# జిల్లా జైలును ఆకస్మికంగా తనిఖీ చేసిన న్యాయమూర్తి

## ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి



కర్నూలు, ఆగస్టు 11: మహి న్యూస్ - కర్నూలు ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. కబర్ది ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి మంగళవారం జిల్లా జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్‌తో పాటు ములాకత్ ఏరియాలోని హెల్ప్ డెస్క్‌ను తనిఖీ చేశారు. ఖైదీలకు అందుబాటులో ఉన్న ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ద్వారా అందించే న్యాయ సహాయంపై వివరించారు. ప్రతి క్లినిక్‌లో ఒక న్యాయవాది, ఒక పారా లీగల్ వాలంటీర్ ఉంటారని, ఖైదీలకు అవసరమైన న్యాయ సహాయం అందిస్తారని తెలిపారు. ఖైదీలు సత్ప్రవర్తనతో శిక్షను పూర్తి చేయాలని సూచించారు. న్యాయవాదులు లేని ఖైదీలకు ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. 70 ఏళ్లకు పైబడిన ఖైదీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు త్వరగా బెయిల్ మంజూరయ్యేలా కృషి చేస్తామని చెప్పారు. అనంతరం ఖైదీలకు అందిస్తున్న ఆహారం, రేషన్, వారి ఆరోగ్య పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. ఖైదీలను కోర్టు వాయిదాలకు కచ్చితంగా హాజరయ్యేలా చూడాలని జైలు అధికారులను ఆదేశించారు. ఖైదీలకు ఏవైనా న్యాయపరమైన సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలును సంప్రదించవచ్చని తెలిపారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నంబర్ 15100పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివ రామ చంద్ర రావు, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఏ. సులోచన, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది చిన్న రాందాస్, పారా లీగల్ వాలంటీర్ హేమంత్, శివాని, హెల్ప్ డెస్క్ న్యాయవాదులు బి. లక్ష్మీనారాయణ, అన్నపూర్ణ రెడ్డి, రామపుల్లయ్య, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.





# తల్లి, బిడ్డల ఆరోగ్య రక్షణకు 102 సేవలు మరింత బలోపేతం

## రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలు ప్రారంభం..

## కర్నూలు జిల్లాకు 27 వాహనాలు

## మంత్రి టి.జి. భరత్



కర్నూలు, ఆగస్టు 11: మహి న్యూస్।।గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువులకు అత్యవసర సమయాల్లో సకాలంలో వైద్య సేవలు అందించేందుకు 102 తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను మరింత బలోపేతం చేస్తున్నామని రాష్ట్ర వాణిజ్య, పరిశ్రమలు, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలను ప్రారంభించగా, కర్నూలు జిల్లాకు 27 వాహనాలు కేటాయించినట్లు చెప్పారు. మంగళవారం కర్నూలు నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణంలో 102 తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు, అధికారులతో కలిసి మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ గర్భిణులను అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో ఆసుపత్రికి తరలించడం, ప్రసవానంతరం తల్లి, బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చడంలో 102 సేవలు కీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. నూతన వాహనాల్లో ఏసీ సదుపాయంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఆధునిక సాంకేతిక సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కర్నూలు జిల్లాకు కేటాయించిన 27 వాహనాలను అవసరానికి అనుగుణంగా అందుబాటులో ఉంచి, మారుమూల ప్రాంతాల నుంచి గర్భిణులు, బాలింతలకు సకాలంలో రవాణా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. ప్రజలకు అత్యవసరమైన వైద్య సేవలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు, వనరులను సమకూరుస్తున్నామని పేర్కొన్నారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మౌలిక వసతులు, వైద్య పరికరాలు, భవనాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు అవసరమైన చోట సీఎస్ఆర్ నిధుల సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. పాత భవనాల బలోపేతం, వాటర్‌ప్రూఫ్ స్లాబ్‌ల ఏర్పాటు వంటి పనులకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పటివరకు సుమారు 21 భవనాలకు సంబంధించిన అభివృద్ధి, బలోపేత పనులు పూర్తయ్యాయని వెల్లడించారు. కర్నూలు పాత నగరంలోని గడియారం ఆసుపత్రిని తిరిగి వినియోగంలోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ప్రసవ సేవలు అందించిన ఈ ఆసుపత్రిని ఆధునిక అవసరాలకు అనుగుణంగా పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు.

### తల్లి, శిశు ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలు మరింత బలోపేతం చేయడం ద్వారా హైరిస్క్ గర్భిణులు, ప్రసవానంతర తల్లులు, నవజాత శిశువులకు సురక్షితమైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. కర్నూలు జిల్లాకు ఇప్పటికే 27 తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని, మరో 17 వాహనాలు త్వరలో జిల్లాకు రానున్నాయని తెలిపారు. రక్తహీనత, అధిక రక్తపోటు, మధుమేహం తదితర సమస్యలతో హైరిస్క్‌లో ఉన్న గర్భిణులకు పికప్, డ్రాప్ సౌకర్యాలతో పాటు ప్రసవానంతర రవాణా సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. వాహనాల్లో ఏసీ సౌకర్యంతో పాటు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ప్రత్యేక సదుపాయాలు, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేందుకు ఎమర్జెన్సీ బటన్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. తల్లి, శిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

### తల్లి, బిడ్డల సురక్షిత ప్రయాణానికి సేవలు

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ తల్లి, బిడ్డల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 2017లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా 500 నూతన వాహనాలను అందుబాటులోకి తీసుకువచ్చారని చెప్పారు. హైరిస్క్ గర్భిణులను ఆసుపత్రులకు తరలించడంతో పాటు ప్రసవం అనంతరం తల్లి, బిడ్డలను సురక్షితంగా ఇంటికి చేర్చేందుకు ఈ వాహనాలు ఉపయోగపడతాయని తెలిపారు. నూతన వాహనాల్లో మెరుగైన భద్రతా సౌకర్యాలతో పాటు ఏసీ వసతి కల్పించారని పేర్కొన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని, 'తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కామేశ్వర ప్రసాద్, జిల్లా జనసేన అధ్యక్షులు సురేష్, జిజిహెచ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## రెండో రోజు కర్నూలులో వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ పర్యటన

కర్నూలు, ఆగస్టు 11: మహి న్యూస్ -- ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ మంగళవారం కర్నూలులో రెండో రోజు పర్యటించారు. పర్యటనలో భాగంగా స్టేట్ గెస్ట్ హౌస్‌లో వక్ఫ్ గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణలో పోలీసుల సహకారం, భద్రతా చర్యలపై ఎస్పీతో సుదీర్ఘంగా చర్చించారు. స్టేట్ గెస్ట్ హౌస్‌లో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ నియోజకవర్గాల్లోని వక్ఫ్ బోర్డు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం నగరంలోని పలు వక్ఫ్ ఆస్తులను చైర్మన్ పరిశీలించారు. ఆయా ఆస్తుల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. తదనంతరం కర్నూలు ఈడెన్ గార్డెన్స్‌లో మహ్మద్ పీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'తాలీం ఏ హునర్ థ్యాంక్ యూ మీట్' కార్యక్రమంలో అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి షాబీహా పర్వీన్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







# ఆబ్కారీ రాబడి లక్ష్యాల సాధనతో పాటు అక్రమ మద్యం నియంత్రణపై ప్రత్యేక దృష్టి..!

## అధికారులకు ఆబ్కారీ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్ ఆదేశాలు



కడప, మహి న్యూస్ ఆగస్టు 11: ఆబ్కారీ శాఖకు నిర్దేశించిన రాబడి లక్ష్యాలను సాధించడంతో పాటు అక్రమ మద్యం రవాణా, విక్రయాలు మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలను సమర్థవంతంగా అరికట్టాలని రాష్ట్ర మద్యపాన నిషేధం, ఆబ్కారీ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. కడప కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో మంగళవారం ఆబ్కారీ రాబడి, శాఖాపరమైన అంశాలపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. కమిషనర్ చామకూరి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, నెల్లూరు జిల్లాలకు సంబంధించిన ఆబ్కారీ శాఖ పనితీరును ఆయన సమగ్రంగా సమీక్షించారు. మూడు జిల్లాల్లో నిర్ణయించిన ఆబ్కారీ రాబడి లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, ఇంకా సాధించాల్సిన లక్ష్యాలపై కమిషనర్ అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాబడి లక్ష్యాలను నిర్దేశిత కాలంలో సాధించేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా అక్రమ మద్యం రవాణా, నిల్వలు, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కమిషనర్ ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేసి అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శాఖాపరమైన పనితీరును మెరుగుపరిచేందుకు అధికారులు తమ పరిధిలోని సిబ్బంది పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖకు సంబంధించిన పెండింగ్ అంశాలను వేగంగా పరిష్కరించి పరిపాలనా పనితీరును మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మూడు జిల్లాలకు చెందిన అధికారులు తమ పరిధిలో ఆబ్కారీ రాబడి పురోగతి, అక్రమ మద్యం నియంత్రణకు చేపట్టిన చర్యలు, శాఖాపరమైన పనితీరు తదితర అంశాలపై కమిషనర్‌కు వివరించారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన చర్యలపై కమిషనర్ వారికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో కడప డిప్యూటీ కమిషనర్ జయరాజు, నెల్లూరు డిప్యూటీ కమిషనర్ శంకరయ్య, కడప అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు అసిస్టెంట్ కమిషనర్ దయాసాగర్‌తో పాటు వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, నెల్లూరు జిల్లాల జిల్లా నిషేధ, ఆబ్కారీ అధికారులు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, స్టేషన్ హౌస్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో 90 శాతానికి పైగా సానుకూల ప్రజాభిప్రాయం సాధించాలి

## లబ్ధిదారులకు ఇంటి వద్దే పింఛన్ అందించి ఆప్యాయంగా పలకరించాలి

## పంపిణీ సమయాన్ని ముందుగానే చాటింపు ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి

## ఆగస్టు 15 వేడుకల్లో భాగంగా ఆరు ప్రత్యేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి



కర్నూలు, ఆగస్టు 11: మహి న్యూస్ -- ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించి జిల్లాలో 90 శాతానికి పైగా సానుకూల ప్రజాభిప్రాయం సాధించేలా అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, లబ్ధిదారుల మొబైల్ నంబర్ల నవీకరణ, ఫోన్ ద్వారా అభిప్రాయ సేకరణ, పింఛన్ల పంపిణీ ప్రక్రియ తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను 90 శాతానికి పైగా సానుకూల ప్రజాభిప్రాయ స్థాయికి తీసుకెళ్లేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పింఛన్ పంపిణీ సమయంలో సిబ్బంది లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. పింఛన్ కోసం లబ్ధిదారుల నుంచి ఎలాంటి డబ్బులు అడగడం, తీసుకోవడం సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పింఛన్లను సచివాలయాల్లో కాకుండా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పింఛన్ పంపిణీ సిబ్బంది తమ ప్రాంతానికి వచ్చే సమయాన్ని ముందుగానే లబ్ధిదారులకు తెలియజేయాలని, ముఖ్యంగా ఉదయం వేళల్లో ముందస్తు ప్రణాళికతో పంపిణీ చేపట్టాలని సూచించారు. ఎంపీడీవోలు పింఛన్ల పంపిణీ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పింఛన్ పంపిణీ అనంతరం ఫోన్ ద్వారా సేకరిస్తున్న లబ్ధిదారుల అభిప్రాయాలను అధికారులు క్రమం తప్పకుండా పరిశీలించాలని అన్నారు. తక్కువ సానుకూల స్పందన నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, కారణాలను విశ్లేషించి వెంటనే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పింఛన్ల పంపిణీకి ముందుగానే గ్రామాల్లో చాటింపు ద్వారా లబ్ధిదారులకు సమాచారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. పింఛన్ పంపిణీ సమయం, సిబ్బంది ఇంటి వద్ద పంపిణీ చేసే అంశాలపై ప్రజలకు ముందస్తుగా అవగాహన కల్పించాలని సూచించారు. పింఛన్ల పంపిణీ సిబ్బంది వాస్తవంగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందిస్తున్నారా లేదా అనే అంశాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రతికూల అభిప్రాయం వస్తే సంబంధిత అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆరు ప్రత్యేక కార్యక్రమాలు

ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో ఆరు ప్రత్యేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు 'అనే... నేను' పేరుతో 30--60 సెకన్ల దృశ్యచిత్రాలను అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది సామాజిక మాధ్యమాల్లో ప్రచురించాలని సూచించారు. తమ లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళికను వివరిస్తూ ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఆగస్టు 12 నుంచి 15 వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో 'తిరంగా సైకిల్ ర్యాలీలు' నిర్వహించి, ప్రముఖ ప్రదేశాల్లో దేశం కోసం తమ వంతు బాధ్యతపై ప్రమాణం చేయాలని తెలిపారు. ఆగస్టు 14న మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి, నాటిన ప్రతి మొక్క సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఆదేశించారు. అక్కడే జాతీయ పతాకంతో ప్రమాణం చేసి, కార్యక్రమానికి సంబంధించిన చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచురించాలని సూచించారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య సంస్థల వద్ద జాతీయ పతాకాలను ఎగురవేయాలని తెలిపారు. ఆగస్టు 14, 15 తేదీల్లో ప్రభుత్వ భవనాలు, ప్రముఖ ప్రజా ప్రదేశాలను త్రివర్ణ విద్యుద్దీపాలతో అలంకరించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులు స్వయంగా దేశభక్తి, బాధ్యతపై ప్రతిజ్ఞ వాక్యాలను రూపొందించేలా ప్రోత్సహించాలని, ఉత్తమంగా రూపొందించిన ప్రతిజ్ఞ వాక్యాలను రాసిన విద్యార్థులను ఆగస్టు 15న అభినందించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని కార్యక్రమాలను దేశనిర్మాణంలోభాగస్వాములు, చభారతదేశంనాభవిష్యత్తు, స్వాతంత్ర్యదినోత్సవం2026, చఅననేను, చకర్నూలు వంటి గుర్తింపు పదాలతో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అధికారులు తమకు నిర్దేశించిన మొక్కలు నాటే లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని, స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో సుధాకర్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్, పెన్నా ప్రాజెక్టు మేనేజర్ హనుమాన్ నాయక్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల జిల్లా అధికారి భాస్కర్ నాయుడు, కర్నూలు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కృష్ణ, జిల్లాలోని ఎంపీడీవోలు, మండల స్వర్ణ గ్రామ అధికారులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# గర్భిణులకు 'తల్లి-బిడ్డ ఎక్స్‌ప్రెస్' అండ

## జిల్లాకు 12 వాహనాలు కేటాయింపు..

## లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవి రెడ్డి



కడప, ఆగస్టు 11, మహి న్యూస్: గర్భిణులు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు తల్లి, బిడ్డల మరణాలను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా కడప జిల్లాకు 12 తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలను కేటాయించింది. ఈ వాహనాలను కడప ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డప్పగారి మాధవి రెడ్డి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ.. గర్భిణులను వారి ఇంటి వద్ద నుంచి ఆసుపత్రికి సురక్షితంగా తరలించడంతో పాటు వైద్య సేవలు పూర్తయిన అనంతరం తిరిగి ఇంటి వద్దకు చేర్చేందుకు తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు ఉపయోగపడతాయని తెలిపారు. ముఖ్యంగా రక్తహీనత, అధిక ప్రమాద పరిస్థితులతో బాధపడుతున్న గర్భిణులను అత్యవసరంగా ఆసుపత్రులకు తరలించేందుకు ఈ వాహనాలు ఎంతో దోహదపడతాయన్నారు. జీపీఆర్ఎస్ ట్రాకింగ్ సదుపాయంతో కూడిన ఈ వాహనాలను మహిళలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రతి గర్భిణి ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సురక్షిత ప్రసవాలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. తల్లి, బిడ్డల మరణాలను నివారించడమే లక్ష్యంగా వైద్యశాఖతో సమన్వయంతో సేవలను మరింత విస్తృతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. యుగంధర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఆరిఫుల్లా, డాక్టర్ మహమ్మద్ తహ, డాక్టర్ బాలాంజనేయులు, డెమో భారతి, రమేష్ రెడ్డి, వైద్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెనగలూరులో నాల్సా పథకాలపై న్యాయ అవగాహన సదస్సు






కడప జిల్లా, పెనగలూరు, ఆగస్టు 11 (మహి న్యూస్): పెనగలూరు న్యాయ పరిధిలోని ఎంపీడీఓ సభా భవనంలో నాల్సా పథకాల నూతన కార్యక్రమాలపై న్యాయ విజ్ఞాన సదస్సు, అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి. యామిని సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. బాబా ఫక్రుద్దీన్ కార్యక్రమంలో పాల్గొని పలు చట్టాలు, న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం--2007, బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, జాతీయ లోక్ అదాలత్, శాశ్వత లోక్ అదాలత్ తదితర అంశాలపై వివరించారు. అలాగే 2026 సెప్టెంబర్ 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివిధ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునే అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా పిల్లల కోసం అనుకూలమైన న్యాయ సేవలు అందించేందుకు రూపొందించిన నాల్సా (పిల్లల కోసం అనుకూలమైన న్యాయ సేవలు) పథకం--2024, మానసిక అనారోగ్యం ఉన్న వ్యక్తులు, మేధోపరమైన వైకల్యాలు ఉన్న వ్యక్తులకు న్యాయ సేవలు అందించే నాల్సా పథకం--2024 తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనగలూరు ఎంపీడీఓ, పోలీస్ ఇన్‌స్పెక్టర్, ఏఎన్ఎంలు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, డ్వాక్రా సంఘాల మహిళలు, మెప్మా సభ్యులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలకు వివరించేందుకు 'ఇంటింటికీ తెలుగుదేశం'



కడప జిల్లా । పెద్దముడియం । ఆగస్టు 11 । మహి న్యూస్: పెద్దముడియం మండల పరిధిలోని భీమగుండం, భూతమాపురం గ్రామాల్లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ చేరేలా కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను ఇంటింటికీ వెళ్లి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మార్కెట్ యార్డు చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప, భీమగుండం కొండారెడ్డి, భూతమాపురం శివారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డితో పాటు మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడప హరిత హోటల్‌లో పచ్చదనం పరవళ్లు

## '50 శాతం గ్రీన్ కవర్' లక్ష్యంతో మొక్కలు నాటిన పర్యాటక శాఖ అధికారులు



కడప, ఆగస్టు 11 । మహి న్యూస్: పర్యావరణ పరిరక్షణతో పాటు హరిత విస్తీర్ణాన్ని పెంచే దిశగా పర్యాటక శాఖ అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా కడప ఏపీఎటీడీసీ హరిత హోటల్ ప్రాంగణంలో '50 శాతం గ్రీన్ కవర్' కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా హోటల్ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. హరిత వాతావరణాన్ని పెంపొందించడం, పర్యాటక ప్రాంతాలను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం, పర్యావరణ సమతుల్యతను కాపాడటం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. పచ్చదనం పెంపుతో హోటల్ ప్రాంగణం మరింత ఆహ్లాదకరంగా మారడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖాధికారి ఎ. సురేష్ కుమార్, డివీఎం మల్లికార్జున గౌడ్తో పాటు పర్యాటక శాఖ, ఏపీఎటీడీసీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం నిర్దేశించిన హరిత విస్తీర్ణం పెంపు లక్ష్యాలను సాధించేలా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు కఠిన చర్యల అమలు

మదనపల్లి, మహి న్యూస్, ఆగష్టు 11: జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో కఠినంగా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో.. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలసి జిల్లా స్థాయి మాదకద్రవ్యాల కమిటీతో సమీక్ష సమావేశాన్ని ఇన్చార్జి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక నిఘాతో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా 'ఆపరేషన్ వజ్ర' కింద తనిఖీలు ముమ్మరం చేయాలని, హాస్టళ్లలోనూ ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. పాఠశాలల పరిధిలో 100 మీటర్లలోపు పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక సంఘాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల యాజమాన్యాల సహకారంతో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై ఉన్న నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలనిసూచించారు. ప్రధానోపాధ్యాయులకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించి, ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని తెలుసుకోవాలని సూచించారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం అన్ని శాఖలు, ప్రజలు సమష్టిగా బాధ్యతతో పనిచేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ.. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం జనవరి 26 నుండి ఇప్పటివరకు మొత్తంగా 7 కేసులలో 206 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. 33 నిందితులను గుర్తించామని,




అందులో26 మందిని అదుపులోకి తీసుకోవడం

### 15 అమ్మకందారులను, 5మంది వినియోగదారులను గుర్తించామన్నారు.

జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడుతున్న నెట్‌వర్క్‌లపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పలు కేసులను ఛేదించారు. ఇతర ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకువచ్చి యువత, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్న వ్యక్తులపై దర్యాప్తు చేపట్టి, పలువురిని అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని అన్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన సందర్భాల్లో పీడీ చట్టం కింద కూడా చర్యలు చేపడుతున్నారు. విద్యాశాఖ, పోలీస్ శాఖ వారు సమన్వయంతో ఈగల్ క్లబ్స్ ద్వారా జిల్లాలో ప్రతినెల స్కూల్లో, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించేందుకు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ ద్వారా ఇప్పటికే పలు సమాచారాలను సేకరించి, వాటిని పరిశీలిస్తున్నారు. ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలు మాదకద్రవ్యాలకు సంబంధించిన చిన్న సమాచారం తెలిసినా వెంటనే టోల్ ఫ్రీ నెం.1972 కు ఫోన్ చేసి అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థులు గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులు లేదా మత్తు పదార్థాలను వినియోగించకుండా విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సమావేశంలో పీలేరు ఆర్డిఓ , డీఎస్పీ, డీఈవో, డిఎంహెచ్ఓ, ఐసిడిఎస్ అధికారులు, సాంఘిక సంక్షేమ అధికారి, మదనపల్లె ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అడిషనల్ డి సి హెచ్ ఎస్, ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు,జిల్లా రవాణా శాఖ అధికారి, జిల్లాఅధికాలు, ఎస్హెచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలే ప్రజల అభివృద్ధికి బాటలు

## రానున్న స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించండి : భూపేష్ సుబ్బరామిరెడ్డి

కడప జిల్లా/జమ్మలమడుగు, మహి న్యూస్ ఆగష్టు 11: జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామంలో ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొని గ్రామ ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను



వివరించారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. తల్లికి వందనం,



అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు, చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్, ఆర్థిక సాయం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఆటో డ్రైవర్ల సేవలో, మత్స్యకారుల సేవలో, శ్రీశక్తి పథకం తదితర అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే ఈ పథకాలను మరింత సమర్థవంతంగా కొనసాగించేందుకు కూటమి ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి, గ్రామాల అభివృద్ధికి మరింత బలమైన పాలనకు అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుర్రప్ప, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున, జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రామయ్య, కొండారెడ్డి, బాలరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, విశ్వనాథరెడ్డి, జయరాం రెడ్డి, బాల వెంకటరెడ్డి, కొండయ్య, పాండులు, లక్ష్మణ్, సుబ్బరాజా, చెన్నయ్య, ఇమ్మానియేల్, గురు శంకర్, మా భాష, గిరి ప్రసాద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ, రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

## పెండింగ్ నోటీసులన్నీ శనివారం లోగా పంపిణీ చేసి విచారణలు పూర్తి చేయాలి

## 22ఏ, గడువు దాటిన కేసులను ప్రత్యేకంగా పర్యవేక్షించాలి

## రీ-సర్వేలో పెండింగ్ ఫైళ్లను గడువులోగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

కర్నూలు, ఆగస్టు 11: మహి న్యూస్ – ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణల నిర్వహణను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత సహాయ ఓటరు నమోదు అధికారులు, బూత్ స్థాయి అధికారులు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, నోటీసుల పంపిణీ, విచారణల పురోగతి, రెవెన్యూ, రీ--సర్వే అంశాలపై దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న నోటీసులన్నింటినీ సంబంధిత ఓటర్లకు శనివారం లోగా తప్పనిసరిగా పంపిణీ చేయాలని ఆదేశించారు. నోటీసుల పంపిణీ పూర్తయిన వెంటనే విచారణలు నిర్వహించి, ప్రతిరోజూ నిర్దేశిత సంఖ్యలో విచారణలు పూర్తి చేసేలా అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకోవాలని సూచించారు. అవసరమైన చోట అదనపు ప్రవేశాలు, సిబ్బందిని వినియోగించుకుని ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి సహాయ ఓటరు నమోదు అధికారి రోజుకు 250 వరకు విచారణలు పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. విచారణ అనంతరం సంబంధిత వివరాలను బూత్ స్థాయి అధికారుల దరఖాస్తులో ఎలాంటి జాప్యం లేకుండా నమోదు చేయాలని స్పష్టం చేశారు. విచారణకు సంబంధించిన సమూహ చిత్రాలు, హాజరు పట్టిక, 2002 ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ సారాంశం, నిబంధనల ప్రకారం సమర్పించిన గుర్తింపు, ఆధార పత్రాలను తప్పనిసరిగా దరఖాస్తులో నమోదు చేయాలని ఆదేశించారు. విచారణ పూర్తయిన తర్వాత కూడా వివరాలు, పత్రాలను నమోదు చేయకుండా పెండింగ్‌లో ఉంచితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటర్ల వయస్సు, జనన తేదీ ఆధారంగా అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని




సూచించారు. సంబంధిత వయస్సు వర్గాలకు వర్తించే స్వీయ, తల్లిదండ్రుల ఆధార పత్రాలను పరిశీలించిన తర్వాతే తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. ఓటర్ల పేర్లలో అక్షర దోషాలు ఉన్న సందర్భాల్లో సంబంధిత దరఖాస్తుదారుడి నుంచి హామీ పత్రం తీసుకుని, నిబంధనల ప్రకారం సవరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

### పెండింగ్ ఫిర్యాదులను ఈ వారంలోనే పరిష్కరించాలి

22ఏ, గడువు దాటిన కేసులతో పాటు గత వారం నుంచి వచ్చిన పెండింగ్ ఫిర్యాదులపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. గత వారం వచ్చిన కేసులను ఈ శనివారం లోగా పూర్తి చేయాలని, ప్రస్తుత పెండింగ్ మళ్లీ వచ్చే వారానికి వాయిదా పడకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పెండింగ్ వివరాలపై రోజువారీ నివేదికను స్పష్టంగా రూపొందించాలని, అందులో గత వారం పెండింగ్, ఈ వారం కొత్తగా వచ్చినవి, పరిష్కరించినవి, ప్రస్తుత పెండింగ్ వివరాలను నమోదు చేయాలని సూచించారు. గడువు దాటిన కేసులకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి రోజువారీ పురోగతిని తెలియజేయాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా పనితీరును సమీక్షిస్తూ, పెండింగ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజూ నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేలా సిబ్బందితో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఆదేశించారు.

### రీ-సర్వే పనులను వేగవంతం చేయాలి

రీ-సర్వే పురోగతిపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ జిల్లాలో మొత్తం 157 గ్రామాలను రీ-సర్వే ప్రక్రియలోకి తీసుకోగా ఇప్పటివరకు 134 గ్రామాల ప్రక్రియ పూర్తయిందని, మరో 23 గ్రామాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మిగిలిన గ్రామాల ప్రక్రియను వేగవంతం చేసి దశలవారీగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు 264 గ్రామాల్లో సుమారు 1.83 లక్షల పట్టాదారు పుస్తకాల పంపిణీ పూర్తయి 97 శాతం పురోగతి సాధించినట్లు అధికారులు వివరించారు. మిగిలిన పట్టాదారు పుస్తకాల పంపిణీని కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయ ప్రవేశంలో పెండింగ్‌లో ఉన్న దస్త్రాలను వేగంగా పరిష్కరించాలని, ఈ వారంలో కనీసం 5 నుంచి 6 గ్రామాల ప్రక్రియను పూర్తి చేసేలా లక్ష్యం పెట్టుకోవాలని ఆదేశించారు. గ్రామ రెవెన్యూ అధికారుల ప్రవేశంలో కనీసం 10 గ్రామాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు, ఇతర సంబంధిత అధికారుల స్థాయిల్లోనూ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. గ్రామ రెవెన్యూ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు నుంచి దస్త్రాలు అందిన తర్వాత తహసీల్దార్ స్థాయిలో అనవసర జాప్యం జరగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయానికి దస్త్రం వచ్చిన తర్వాత 20 రోజులు దాటితే వెంటనే చర్యలు తీసుకోవాలని, 30 రోజులు దాటిన కేసులపై సంబంధిత అధికారులు కలెక్టరేట్‌కు వచ్చి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ దస్త్రాలను పెండింగ్‌లో ఉంచే అధికారులపై నోటీసులు జారీ చేయడంతో పాటు అవసరమైన క్రమశిక్షణ చర్యలు చేపడతామని హెచ్చరించారు. భూముల రకాలు, పట్టా భూములు, ఇనాం భూములు, ఖాతాలు, సర్వే నంబర్లు, భూమి విస్తీర్ణానికి సంబంధించిన వ్యత్యాసాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. సాంకేతిక కారణాలతో దస్త్రాలు తిరిగి వెనక్కి వెళ్లకుండా సంబంధిత అధికారులు సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించుకోవాలని తెలిపారు. రీ--సర్వే ప్రక్రియలో వేగంతో పాటు నాణ్యతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో భూ వివాదాలు, పునఃఫిర్యాదులకు తావులేకుండా రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి దశను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో సంయుక్త కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, శిక్షణలో ఉన్న ఉప కలెక్టర్ ప్రియంవద, దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా కర్నూల్ రెవెన్యూ డివిజనల్ అధికారి సందీప్ కుమార్, పత్తికొండ రెవెన్యూ డివిజనల్ అధికారి అరుణ దేవి, ప్రత్యేక ఉప కలెక్టర్లు అనూరాధ, రామ సుబ్బయ్య, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.



EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com